# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి: 01 | సంచిక: 270 | హైదరాబాద్ | ఆదివారం | 16-03-2025 | పేజీలు: 08 | వెల 4/-


## వాస్తవాలకు బీఆర్ఎస్ భయపడుతోంది

బీఆర్ఎస్ ఎమ్మెల్సీలపై మంత్రి కొండా సురేఖ ఫైర్

వాస్తవాలను దాచిపెట్టాలనే ఉద్దేశంతోనే సీఎం రేవంత్ రెడ్డిని మండలిలో మాట్లాడనివ్వడం లేదు : కొండా సురేఖ



02

## రన్యా రావు కేసులో ట్విస్ట్..

డీజీపీ అయిన సవతి తండ్రిని సెలవుపై పంపిన ప్రభుత్వం..



02

## సోషల్ మీడియా ద్వారా నాకు చాలా ఇబ్బంది ఏర్పడింది



03

# మాదే తప్పు అయితే క్షమాపణ చెప్తా..

## కేసీఆర్ ఆరోగ్యంగా ఉండాలనే కోరుకుంటున్నా

### 15 నెలల పాటు సభకు రాకున్నా కేసీఆర్ జీతభత్యాలు పొందుతున్నారు

కేసీఆర్ వర్క్ ఫ్రం హోమా? వర్క్ ఫ్రం ఫామ్‌హౌసా తెలియడం లేదు

ఈ 15 నెలల్లో కేసీఆర్ తీసుకున్న జీతంభత్యం రూ.57.87 లక్షలు : సీఎం రేవంత్ రెడ్డి



**తెలంగాణ బ్యూరో, మార్చి 15 (ప్రజాక్షేత్రం):**

తెలంగాణ శాసన మండలిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు కేసీఆర్‌పై సీఎం రేవంత్ చేసిన విమర్శలను నిరసిస్తూ శాసన మండలి నుంచి వాకౌట్ చేశారు. ముఖ్యమంత్రి ప్రసంగాన్ని అడ్డుకోవడానికి వారు 15 నిమిషాలుగా నిరసన తెలిపారు. సభలో సీఎం రేవంత్ మాట్లాడుతూ, "స్ట్రేచర్ గురించి నేను మాట్లాడిన మాటలకు కట్టుబడి ఉన్నా. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలే గవర్నర్ ప్రసంగంలో ఉంటాయి. గత ప్రభుత్వం గవర్నర్ ప్రసంగం లేకుండానే బడ్జెట్ సమావేశాలు నిర్వహించింది" అని పేర్కొన్నారు. అంతేకాదు, "కేసీఆర్ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నా. ఆయన సభకు హాజరై ప్రజా సమస్యలపై చర్చించాలి. 15 నెలలుగా సభకు రాకపోయినా, ఆయన రూ. 57.87 లక్షల జీతభత్యాలు తీసుకున్నారు. ప్రజల సొమ్ముతో జీతం తీసుకుంటూ, సభకు హాజరుకాలేకపోవడం దారుణం" అని విమర్శించారు.

రైతుల సంక్షేమం గురించి మాట్లాడుతూ, "రైతులకు రుణ మాఫీ చేసి వారికి

మిగతా 2వ పేజీలో

## సైకియా ప్రభుత్వం నన్ను 7 రోజులు జైల్లో పెట్టింది

హోంమంత్రి అమిత్ షా

భౌతికంగా కూడా దాడి చేశారు

మాజీ ప్రధాని ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా ధర్నా చేశాం



02

## త్యాగ చరిత్ర మాది.. ద్రోహ చరిత్ర కాంగ్రెస్ ది

కృష్ణా జలాల విషయంలో కాంగ్రెస్ అన్యాయం

తెలంగాణ కాంగ్రెస్ తీరుపై తీవ్ర విమర్శలు


బీఆర్ఎస్ పోరాట ఫలితమే తెలంగాణకు న్యాయం

నల్గొండ, ఖమ్మం రైతులకు బీఆర్ఎస్ తోనే న్యాయం : హరీష్ రావు

**తెలంగాణ బ్యూరో మార్చి 05(ప్రజాక్షేత్రం):**


తెలంగాణ కోసం తన ప్రాణాలను పణంగా పెట్టిన కె. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) చావును కోరుకోవడం ఎంత దారుణమో బీఆర్ఎస్ (BRS) సీనియర్ నేత, మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి (Revanth Reddy) అసెంబ్లీలో కేసీఆర్ చావును కోరుతూ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన హరీష్ రావు, దీనికి నిరసనగా

మిగతా 2వ పేజీలో



## అమెజాన్, ఫ్లిప్ కార్ట్‌పై కేంద్రం చర్యలు.. కారణం ఏంటంటే..

అమెజాన్, ఫ్లిప్ కార్ట్‌లో నాన్-సర్టిఫైడ్ ప్రొడక్ట్స్.. చర్యలకు ఉపక్రమించిన కేంద్రం..



02

## రోజూ న్యూసెన్స్ చేస్తున్నావ్.. ఏందయ్యా నీ లొల్లి..

అసహనం ప్రదర్శించిన మండలి ఛైర్మన్

న్యూసెన్స్ అనే పదం వాడటం

కరెక్టు కాదన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



02

## జనసేనను చంద్రబాబు పెట్టించారు

పవన్ వాపు చూసి బలం అనుకుంటున్నారు

కాపులు చంద్రబాబును నమ్మడం లేదు

అందుకే పవన్‌తో పార్టీ పెట్టించారు

పడిపోతున్న టీడీపీని పవన్ నిలబెట్టారన్నది నిజం

అందుకే, జనసేన నిర్వహణ చంద్రబాబే చూస్తారు

పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలకు అంబటి రాంబాబు కౌంటర్లు



02



02

## "రాహుల్ గాంధీకి వియత్నాంలో ఏం పని..?"

విదేశీ పర్యటనల్ని ప్రశ్నించిన బీజేపీ..

రాహుల్ గాంధీ

తరుచూ వియత్నాం ఎందుకు వెళ్తున్నారు..?

సమాధానం చెప్పాలంటున్న బీజేపీ నేతలు..

జాతీయ భద్రతా ప్రశ్నల్ని లేవనెత్తిన బీజేపీ..

## "4 శాతం ముస్లిం రిజర్వేషన్".. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ క్లారిటీ..

శాతం ముస్లిం కోటాపై వివాదం..

కర్ణాటక ప్రభుత్వంపై బీజేపీ విమర్శలు..

ఈ రిజర్వేషన్లు కేవలం ముస్లింలకే కాదని డీకే శివకుమార్ క్లారిటీ..



02



## శంషాబాద్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత

డ్రగ్స్ విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్న ఆర్జీఐఏ పోలీసులు

సికింద్రాబాద్‌లో అంతరాష్ట్ర గంజాయి ముఠా గుట్టు రట్టు

ఇద్దరు నిందితులను అరెస్ట్

02

# సైకియా ప్రభుత్వం నన్ను 7 రోజులు జైల్లో పెట్టింది

- హోంమంత్రి అమిత్ షా
- మాజీ ప్రధాని ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా ధర్నా చేశాం
- భౌతికంగా కూడా దాడి చేశారు

**నేషనల్ బ్యూరో, మార్చి 15(ప్రజాక్షేత్రం) :** అస్సాంలో గతంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తాను కూడా నిర్బంధాలను ఎదుర్కొన్నానని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. డెర్గావ్‌లోని లచిత్ బర్ఫుకాన్ పోలీసు అకాడమీ ప్రారంభోత్సవం సందర్భంగా శనివారం తన విద్యార్థి జీవితాన్ని అమిత్ షా గుర్తు చేసుకున్నారు. అస్సాంలో హితేశ్వర్ సైకియా ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రధాని ఇందిరా గాంధీకి వ్యతిరేకంగా విద్యార్థులంతా కలిసి ఆందోళన నిర్వహించాం. విద్యార్థిగా ఉన్నప్పుడు నిర్వహించిన ఆందోళన కారణంగా తనని జైల్లో పెట్టారని, తన పట్ల కఠినంగా వ్యవహరించారని పేర్కొన్నారు. అప్పట్లో నన్ను 7 రోజుల పాటు జైల్లో పెట్టారు. నా పట్ల కఠినంగా వ్యవహరించారు. నాపై భౌతికంగా దాడి చేశారు అని అమిత్ షా అన్నారు. సైకియా అస్సాంకు కాంగ్రెస్ తరఫున రెండు పర్యాయాల పాటు ముఖ్యమంత్రిగా వ్యవహరించారు.

# రన్యా రావు కేసులో ట్విస్ట్..

**డీజీపీ అయిన సవతి తండ్రిని సెలవుపై పంపిన ప్రభుత్వం..**

**నేషనల్ బ్యూరో, మార్చి 15(ప్రజాక్షేత్రం) :** రన్యా రావు వ్యవహారం సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. దుబాయ్ నుంచి బంగారం అక్రమ రవాణా చేస్తూ అడ్డంగా దొరికిపోయింది. సినీ నటి కావడం, ఆమె సవతి తండ్రి కర్ణాటక డీజీపీ కావడంతో కేసు సంచలనంగా మారింది. అయితే, ఈ కేసులో బిగ్ ట్విస్ట్ చోటు చేసుకుంది. రన్యా రావును అరెస్ట్ చేసిన కొన్ని రోజుల తర్వాత, ఆమె సవతి తండ్రి, డీజీపీ(కర్ణాటక రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్) కె రామచంద్రరావుని ప్రభుత్వం తప్పనిసరి సెలవులో పంపింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉత్తర్వుల్లో ఎలాంటి కారణాన్ని పేర్కొనలేదు.

12 కోట్ల రూపాయల విలువైన 14.8 కిలోగ్రాముల బంగారాన్ని భారతదేశానికి అక్రమంగా రవాణా చేయడానికి ప్రయత్నించారనే ఆరోపణలపై రన్యా రావును మార్చి 4, 2025న అరెస్టు చేశారు. దుబాయ్ నుంచి తిరిగి వస్తుండగా బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో పట్టుబడింది. నడుము బెల్టులో బంగారాన్ని తరలిస్తున్నట్లు డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (DRI) కనుగొంది. మొత్తం ఆమె నుంచి రూ. 17.29 కోట్ల విలువైన బంగారం, నగదుని స్వాధీనం చేసుకున్నారు. రన్యా రావు దాదాపుగా 30 సార్లు దుబాయ్‌కి వెళ్లి వచ్చినట్లు గుర్తించారు. ప్రతీ సందర్భంలోనూ ఆమె పెద్ద మొత్తంలో బంగారం స్మగ్లింగ్ చేసినట్లు దర్యాప్తులో తేలింది. ఆమె అక్రమంగా తరలించే ప్రతీ కిలో బంగారానికి లక్ష రూపాయాలు సంపాదించిందని, ఒక్కో ట్రిప్పుకు రూ. 1213 లక్షలు సంపాదించేదని తెలిసింది.

# జనసేనను చంద్రబాబు పెట్టించారు

- పవన్ వాపు చూసి బలం అనుకుంటున్నారు
- కాపులు చంద్రబాబును నమ్మడం లేదు
- అందుకే పవన్‌తో పార్టీ పెట్టించారు పడిపోతున్న టీడీపీని పవన్ నిలబెట్టారన్నది నిజం
- అందుకే, జనసేన నిర్వహణ చంద్రబాబే చూస్తారు
- పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలకు అంబటి రాంబాబు కౌంటర్లు

**ఏపి బ్యూరో, మార్చి 15(ప్రజాక్షేత్రం) :** జనసేన ఆవిర్భావ సభ వేదికగా వైసీపీపై విమర్శలు గుప్పించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు మాజీ మంత్రి అంబటి రాంబాబు కౌంటర్లు ఇచ్చారు. టీడీపీ కోసం పుట్టిన పార్టీ జనసేన అని తీవ్రంగా విమర్శించారు. కాపు సామాజికవర్గ ప్రజలు చంద్రబాబును నమ్మడం లేదని, అందుకే పవన్‌తో పార్టీ పెట్టించారని ఆరోపించారు. టీడీపీ అధినేత చంద్రబాబు పిలుపు మేరకే పవన్ జనసేన పార్టీని స్థాపించారని ధ్వజమెత్తారు. టీడీపీ, జనసేన రెండింటి మద్దతుతో జనసేన 21 సీట్లు గెలుచుకుందని, కానీ, పవన్ మాత్రం వాపును చూసి బలుపు అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఈ మేరకు శనివారం తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. నాలుగు దశాబ్దాల టీడీపీ పడిపోతుంటే నిలబెట్టానంటూ పవన్ నిజం చెప్పారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. టీడీపీ పడిపోకుండా నిలబెట్టడానికి స్థాపించిన పార్టీ జనసేన అని తాము మొదటి నుంచి చెబుతూనే ఉన్నామని వ్యాఖ్యానించారు. కాపు సమాజం మీద చంద్రబాబు అనేక దుశ్చర్యలకు పాల్పడ్డారని, కాపులను నేరుగా తన చేతుల్లోకి తీసుకోలేకపోవడంతో టీడీపీకి బీ టీమ్‌గా పని చేసేందుకు జనసేన ఏర్పాటు చేయించారని ఆరోపించారు. కాపుల ఓట్లను టీడీపీ వైపు తిప్పుకునే ప్రక్రియలో భాగంగానే జనసేనను ఏర్పాటు చేశారని, చంద్రబాబుకి ఏ ఆపద వచ్చినా కాపు కాయడానికి పవన్ కళ్యాణ్ ముందుకొస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే, జనసేన పార్టీ నిర్వహణ బాధ్యతలన్నీ చంద్రబాబు నాయుడే చూస్తారని ఆరోపించారు. ఒకసారి టీడీపీకి మద్దతు తెలుపడం, మరో ఎన్నికలో వ్యతిరేక ఓట్లు చీల్చేందుకు ఇతర పార్టీలతో కలిసి పోటీ చేస్తారని విమర్శించారు. ఇదంతా చంద్రబాబు ఆదేశాలతో పవన్ చేస్తున్నారని, పవన్ కంటూ సొంత విధానాలున్నాయా? అని అంబటి రాంబాబు ప్రశ్నించారు. 11 సంవత్సరాలుగా చంద్రబాబు కోసం అవకాశవాద రాజకీయాలు చేశారని, రాష్ట్రం గురించి ఏనాడూ పట్టించుకోలేదని ఘాటు విమర్శలు చేశారు.

**ఎమ్మెల్యేల్లో జనసేన నాయకులు ఎంతమంది?**

వంద శాతం స్ట్రైక్ రేట్‌తో గెలిచామని పవన్ కళ్యాణ్ చెబుతున్నారని, గత ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా గెలిచినవారిలో జనసేన నాయకులు ఎంతమంది ఉన్నారని అంబటి రాంబాబు ప్రశ్నించారు. సొంతంగా పోటీ చేస్తే సీట్లు రాలేదని విషయాన్ని పవన్ గుర్తెరగాలని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ''జయకేతనం సభలో వేదికపై కూర్చున్న 21 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీల్లో జనసేన నేతలు ఎంతమంది ఉన్నారో చెప్పిన తర్వాత స్ట్రైక్ రేట్ గురించి మాట్లాడి ఉంటే బాగుండేది. గాలికి కొట్టుకొచ్చిన వాళ్లు అదృష్టవశాత్తూ గెలిచారనే విషయం తెలియదా?. ఆ అభ్యర్థులు అందరూ చంద్రబాబు పంపినవాళ్లే. వైసీపీ వద్దనుకొని తిరస్కరించినోళ్లు కాకుండా జనసేన తయారు చేసిన నాయకులు ఎంతమంది ఉన్నారో చెప్పండి'' అని అంబటి రాంబాబు మండిపడ్డారు.

# అమెజాన్, ఫ్లిప్ కార్ట్‌పై కేంద్రం చర్యలు.. కారణం ఏంటంటే..

- అమెజాన్, ఫ్లిప్ కార్ట్‌లో నాన్-సర్టిఫైడ్ ప్రొడక్ట్స్..
- చర్యలకు ఉపక్రమించిన కేంద్రం..

**నేషనల్ బ్యూరో, మార్చి 15(ప్రజాక్షేత్రం) :**

నిబంధనలకు అనుగుణంగా లేని ప్రొడక్ట్ పంపిణీని అరికట్టడానికి బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (BIS) చర్యలకు ఉపక్రమించింది. ఈకామర్స్ ప్లాట్‌ఫారమ్స్ అమెజాన్, ఫ్లిప్ కార్ట్ గిడ్డంపులపై దాడులు నిర్వహించింది. లక్నో, గురుగ్రామ్, ఢిల్లీ వంటి నగరాల్లోని ఆయా సంస్థల వేర్‌హౌజులపై దాడులు నిర్వహించింది.

మార్చి 7న లక్నోలోని అమెజాన్ గిడ్డంగిలో ఇటీవల నిర్వహించిన సోదాల్లో, అధికారులు 215 బొమ్మలు, 24 హ్యాండ్ బ్లెండర్లను స్వాధీనం చేసుకున్నారు. వీటికి BIS లేదని గుర్తించారు. ఫిబ్రవరిలో, గురుగ్రామ్‌లోని అమెజాన్ గిడ్డంగిలో ఆపరేషన్‌లో 58 అల్యూమినియం ఫాయిల్స్, 34 మెటాలిక్ వాటర్ బాటిళ్లు, 25 బొమ్మలు, 20 హ్యాండ్ బ్లెండర్లు, 7 పివిసి కేబుల్స్, 2 ఫుడ్ మిక్సర్లు, 1 స్పీకర్ స్వాధీనం చేసుకున్నారు. ఇవి కూడా నాన్‌సర్టిఫైడ్‌గా ఉన్నట్లు తేల్చారు. అదేవిధంగా, గురుగ్రామ్‌లోని ఇన్‌స్టాకార్ట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహిస్తున్న ఫ్లిప్‌కార్ట్ గిడ్డంగిలో నిర్వహించిన సోదాల్లో, బీఐఎస్ అధికారులు 534 స్టెయిన్‌లెస్ స్టీల్ బాటిళ్లు (వాక్యూమ్ ఇన్సులేటెడ్), 134 బొమ్మలు, సర్టిఫికేట్ లేని 41 స్పీకర్లను స్వాధీనం చేసుకున్నారు.

అమెజాన్, ఫ్లిప్ కార్ట్ రెండింటిలో ఉల్లంఘనలపై బీఐఎస్ జరిపిన దర్యాప్తులో సర్టిఫైడ్ కానీ ఉత్పత్తులు టెక్విజన్ ఇంటర్నేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌కి చెందినవిగా తేల్చారు. ఈ సమాచారం ఆధారంగా, బీఐఎస్ ఢిల్లీలోని టెక్విజన్ ఇంటర్నేషనల్‌కి చెందిన రెండు ఫెసిలిటీలపై దాడులు నిర్వహించింది. బీఐఎస్ సర్టిఫికేషన్ లేకుండా సుమారు 7000 ఎలక్ట్రిక్ వాటర్ హీటర్లు, 4000 ఎలక్ట్రిక్ ఫుడ్ మిక్సర్లు, 95 ఎలక్ట్రిక్ రూమ్ హీటర్లు, 40 గ్యాస్ స్టవ్‌లను స్వాధీనం చేసుకుంది. స్వాధీనం చేసుకున్న నాన్‌సర్టిఫైడ్ ప్రొడక్ట్‌స్‌లో డిజిస్మార్ట్, యాక్టివా, ఇనల్సా, సెల్లో స్విఫ్ట్, బటర్ ఫ్లై బ్రాండ్లు ఉన్నాయి. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మీషో, మింత్రా, బిగ్‌బాస్కెట్ వంటి ఇకామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో అనేక నాన్‌సర్టిఫైడ్ ఉత్పత్తులు అమ్ముడవుతున్నాయని బీఐఎస్ గుర్తించింది.

# త్యాగ చరిత్ర మాది.. ద్రోహ చరిత్ర కాంగ్రెస్ ది

**మొదటిపేజీ తరువాయి**



శాసనసభలో సీఎం ప్రసంగాన్ని బహిష్కరించినట్లు తెలిపారు.


తెలంగాణ కోసం తన ప్రాణాలను పణంగా పెట్టిన కె. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) చావును కోరుకోవడం ఎంత దారుణమో బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో కేసీఆర్ చావును కోరుతూ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన హరీష్‌రావు, దీనికి నిరసనగా శాసనసభలో సీఎం ప్రసంగాన్ని బహిష్కరించినట్లు తెలిపారు.

అసెంబ్లీలో మీడియాతో చిట్‌చాట్ చేసిన హరీష్ రావు, కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయానికి పూర్తి బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని ఆరోపించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో పూర్తిగా అబద్ధాలు చెప్పారని విమర్శించారు. కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్లే 299 టీఎంసీల కృష్ణా నీటి పంపకాలు జరిగాయని, నిజానికి తెలంగాణలో అంత నీటిని వినియోగించేందుకు తగినన్ని ప్రాజెక్టులే లేవని అన్నారు. కాంగ్రెస్ ప్రాజెక్టులను నిర్మించలేకపోవడమే ఈ అన్యాయానికి కారణమని పేర్కొన్నారు. పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు విషయంలో గతంలో కాంగ్రెస్ నేతలు ఒక్కరోజు కూడా వ్యతిరేకంగా మాట్లాడలేదని, అయితే తాము 40 రోజుల పాటు అసెంబ్లీని స్థంభింపజేశామని గుర్తు చేశారు. తెలంగాణ నీటిని కాపాడేందుకు తమ పార్టీ మంత్రుల పదవులను వదులుకున్నా, కాంగ్రెస్ నేతలు మాత్రం చంద్రబాబు దగ్గరకు వెళ్లి భోజనం చేసి వచ్చి కృష్ణా నీటిపై తాత్కాలిక నిర్ణయాలను ఆమోదించారని ఆరోపించారు. కేసీఆర్ అంచెలంచెలుగా చేసిన పోరాటం వల్లే తెలంగాణకు నీటి న్యాయం సాధ్యమైందని హరీష్ రావు పేర్కొన్నారు. సెక్షన్ 3ని సాధించి 573 టీఎంసీల నీటిని తెలంగాణకు తెచ్చిన ఘనత కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు. అంతేకాక, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై స్టే తెచ్చింది కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమేనని తెలిపారు.

కాంగ్రెస్ పాలనలో నల్గొండ రైతులు నీటి కొరతతో తీవ్రంగా నష్టపోయారని, కానీ కేసీఆర్ నేతృత్వంలో నిర్మించిన సీతారామ ప్రాజెక్టు వల్ల ఖమ్మం జిల్లాకు నీటిని అందించగలిగామని హరీష్ రావు వివరించారు. గతంలో హుజూర్ నగర్ ని ముంచివేసి ఆంధ్రప్రదేశ్ మూడో పంటకు నీళ్లు ఇచ్చారని, అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం పులిచింతల నిర్వాసితులకు వందల కోట్ల రూపాయల పరిహారం ఇచ్చి, వారికి న్యాయం చేసిందని హరీష్ రావు స్పష్టం చేశారు.

# మాదే తప్పు అయితే క్షమాపణ చెప్తా..

**మొదటిపేజీ తరువాయి**



ఆర్థిక భరోసా కల్పించాం. ఒక్కో రైతుకు రూ.2 లక్షల రుణమాఫీ చేసి, రైతు కూలీలకు రూ.12 వేల సాయం అందిస్తున్నాం. గతంలో కేసీఆర్ వరి పండించవద్దని అన్నా, మేము మాత్రం ప్రతి పంటను కొనుగోలు చేస్తాం. సన్నాలు (పరబోయిల్డ్ రైస్) పై రూ.500 బోనస్ ఇస్తున్నాం'' అని ప్రకటించారు.

కాళేశ్వరం ప్రాజెక్టుపై మాట్లాడుతూ, ''ఇది కాళేశ్వరం కాదు కూలేశ్వరం అని ప్రజలే అంటున్నారు. గతంలో రైతుల ఖాతాల్లో 34 నెలల తర్వాత డబ్బులు జమ అయ్యేవి. కానీ ఇప్పుడు పంట కొనుగోలు చేసిన వెంటనే రైతుల అకౌంట్లలో డబ్బులు వేస్తున్నాం'' అని తెలిపారు.

మహిళల అభివృద్ధిపై స్పందిస్తూ, ''తెలంగాణ కోసం మహిళలు ముందుండి పోరాడారు. అలాంటి మహిళల సాధికారత కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మా లక్ష్యం'' అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

# వాస్తవాలకు బీఆర్ఎస్ భయపడుతోంది

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీలపై మంత్రి కొండా సురేఖ ఫైర్
- వాస్తవాలను దాచిపెట్టాలనే ఉద్దేశంతోనే సీఎం రేవంత్ రెడ్డిని మండలిలో మాట్లాడనివ్వడం లేదు : కొండా సురేఖ

**తెలంగాణ బ్యూరో, మార్చి 15 (ప్రజాక్షేత్రం):**

తెలంగాణ శాసన మండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీల తీరుపై రాష్ట్ర మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వాస్తవాలను తెలుసుకోవడానికి బీఆర్ఎస్ భయపడుతోందని, ప్రజల ముందు తాము చేసిన తప్పులు బయటపడుతాయనే భయంతోనే అసలు విషయాలను దాచిపెట్టాలని ప్రయత్నిస్తున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న సమయంలో అడ్డుపడుతూ బీఆర్ఎస్ సభ్యులు అనవసరంగా అర్ధాంతరంగా వ్యవహరించడం సబబు కాదని, ప్రజలు ఈ వ్యవహారాన్ని గమనిస్తున్నారని అన్నారు.

''బీఆర్ఎస్ సభ్యులు నిజాలను తెలుసుకోవాలంటే భయపడుతున్నారు. వారికీ వాస్తవాలు ఎదుర్కొనే ధైర్యం లేదు. అందుకే అసలు విషయాలను వినకుండా తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు,'' అని కొండా సురేఖ అన్నారు. ''సభా సాంప్రదాయాలకు విరుద్ధంగా ప్రవర్తించడం సరైంది కాదు. నిరసన తెలుపాలంటే వాకౌట్ చేసి వెళ్లాలి, కానీ సభలోనే అరుస్తూ నినాదాలు చేయడం అసంబద్ధం. ఇది అసలు ప్రజాస్వామ్యానికి తగిన విధానం కాదు.'' అని ఆమె అన్నారు.

అంతకుముందు, సీఎం రేవంత్ రెడ్డి శాసన మండలిలో ప్రసంగిస్తున్న సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు. ఆయన ప్రసంగాన్ని అడ్డుకునేందుకు విస్తృతంగా నినాదాలు చేశారు. దీంతో అసెంబ్లీలో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అనేక విషయాలను ప్రజలకు వివరించేందుకు ప్రయత్నించారు. అయితే, ఆయన ప్రసంగానికి అడ్డు తగిలేందుకు బీఆర్ఎస్ సభ్యులు ప్రయత్నించడం తీవ్ర విమర్శలకు దారి తీసింది.

''నిజాలను దాచిపెట్టాలనే ఉద్దేశంతోనే బీఆర్ఎస్ సభ్యులు సభలో గందరగోళం సృష్టిస్తున్నారు. సభను అడ్డుకునే ధోరణిని ప్రజలు గమనిస్తున్నారు,'' అని కొండా సురేఖ హెచ్చరించారు. ''ఇకనైనా బీఆర్ఎస్ సభ్యులు తమ వైఖరిని మార్చుకోవాలి. ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ సభా విధులను కాపాడాలి.'' అని ఆమె అన్నారు.

# శంషాబాద్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత

- డ్రగ్స్ విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్న ఆర్జీఐఏ పోలీసులు
- సికింద్రాబాద్‌లో అంతరాష్ట్ర గంజాయి ముఠా గుట్టు రట్టు
- ఇద్దరు నిందితులను అరెస్ట్

**తెలంగాణ బ్యూరో, మార్చి 15 (ప్రజాక్షేత్రం):**



అహ్మద్ నగర్ మహారాష్ట్రాకు చెందిన అభిషేక్ సంజయ్ అనే వ్యక్తి శంషాబాద్ లో ఓ సినిమా థియేటర్ వద్ద 15 గ్రాముల ఎండిఎంఎ డ్రగ్స్ విక్రయిస్తుండగా పట్టుకున్నారు పోలీసులు. నిందితుడు గతంలో మహారాష్ట్ర లో కిరాణా షాపుతోపాటు వ్యవసాయం చేసుకుంటూ ఉండేవాడు. అయితే కుటుంబ కలహాలు ఆర్థిక ఇబ్బందులు రావడంతో బెంగళూరుకు మఖాం మార్చాడు. అక్కడ ఆన్ లైన్ లో డ్రగ్స్ కు సంబంధించి సెర్చింగ్ చేశాడు. దీంతో అతనికి నైజీరియన్ దేశానికి చెందిన ఓ వ్యక్తి పరిచయం అయ్యాడు. నైజీరియన్ వ్యక్తి ద్వారా ఎండిఎంఏ డ్రగ్స్ కొనుగోలు చేసి అతను తీసుకునేవాడు. కొన్నాళ్లు గడిచిన తర్వాత దానిని ఇతరులకు విక్రయించేవాడు. అదే తరహాలో శంషాబాద్ లో ఎండిఎం ఏ డ్రగ్స్ ను సినిమా థియేటర్ వద్ద విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా ఆర్జీఐఏ పోలీసులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. నిందితుని వద్ద 15 గ్రాముల ఎండిఎంఏ డ్రగ్స్ స్వాధీనం చేసుకుని నిందితునిపై కేసు నమోదు చేశారు. పట్టుబడ్డ ఎండి ఎంఎం డ్రగ్స్ విలువ లక్ష 80 వేల వరకు ఉంటుందని అంచనా వేశారు.

**సికింద్రాబాద్‌లో అంతరాష్ట్ర గంజాయి ముఠా గుట్టు రట్టు**

అంతరాష్ట్ర గంజాయి ముఠా గుట్టు రట్టు చేశారు రైల్వే పోలీసులు. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి వారి నుండి 28.50లక్షల విలువైన 57కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ లో జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆకస్మిక తనిఖీలలో కోణార్క్ ఎక్స్ ప్రెస్ రైలు లో ఒరిస్సా బర్హంపుర నుండి మహారాష్ట్ర లోని దాదర్ కు కు తరలిస్తున్న ఒరిస్సా కు చెందిన సుశాంత్ కుమార్ స్వేన్, మహారాష్ట్రకు చెందిన కరణ్ ఇయప్పన్ శెట్టి పట్టుబడినట్లు జీఆర్పీ డీఎస్పీ ఎస్ ఎన్ జావేద్ తెలిపారు. ప్రధాన నిందితుడు ఒరిస్సా కు చెందిన జీవన్ పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. చెడు వ్యసనాల కారణంగా అప్పుల పాలైన సుశాంత్, కారు డ్రైవింగ్ వలన వస్తున్న ఆదాయం సరిపోవడం లేదని అధిక సంపాదన కోసం పార్ట్ టైమ్ జాబ్ కోసం వెతుకుతున్న కరణ్ ల అవసరాలను ఆసరాగా చేసుకొని వారికి అధిక ఆదాయం సమకూరుస్తానని ఆశ చూపి బరంపురకు పిలిపించుకున్నాడు. అక్కడ గంజాయిని కొనుగోలు చేసి మహారాష్ట్రలో అమ్మడం ద్వారా ముగ్గురం సమానంగా పంచుకుందామని ఒప్పందం చేసుకున్నారు. గంజాయి బ్యాగ్ లను తమ సీట్ల కింద పెట్టుకొని పెట్టుకొని నిద్ర పోగా మధ్యలోనే జీవన్ అదృశ్యమయ్యాడు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కి చేరుకున్న కోణార్క్ ఎక్స్ ప్రెస్ రైల్ లో వీరు తమకు పట్టుబడ్డట్లు డీఎస్పీ వివరించారు. వీరినుండి 28.50లక్షల విలువైన గంజయితో పాటు 4సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకోని రిమాండ్ కు తరలించినట్లు వెల్లడించారు.

# "రాహుల్ గాంధీకి వియత్నాంలో ఏం పని..?"

- విదేశీ పర్యటనల్ని ప్రశ్నించిన బీజేపీ..
- రాహుల్ గాంధీ తరుచూ వియత్నాం ఎందుకు వెళ్తున్నారు..?
- సమాధానం చెప్పాలంటున్న బీజేపీ నేతలు..
- జాతీయ భద్రతా ప్రశ్నల్ని లేవనెత్తిన బీజేపీ..

**తెలంగాణ బ్యూరో, మార్చి 15 (ప్రజాక్షేత్రం):**

ఇటీవల కాలంలో కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆగ్నేయాసియా దేశమైన వియత్నాం వెళ్తున్నారు. అయితే, ఈ విషయంపై బీజేపీ అతడిని ప్రశ్నించింది. వివరాలు వెల్లడించకుండా రాహుల్ గాంధీ తరుచుగా వియత్నాం, ఇతర దేశాలకు పర్యటించడాన్ని శనివారం బీజేపీ లక్ష్యంగా చేసుకుంది. ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న వ్యక్తికి ఇవి తగవని, ''జాతీయ భద్రత'' గురించి ఆందోళనను బీజేపీ లేవనెత్తింది.

బీజేపీ నేత రవిశంకర్ ప్రసాద్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ''వియత్నాంలో న్యూ ఇయర్, వియత్నాంలో హోలీ..? ఆయన వియత్నాంకు 22 రోజుల సమయం ఇచ్చారు. ఆయన తన సొంత నియోజకవర్గం రాయ్‌బరేలీకి కూడా అంత సమయం ఇవ్వలేదు'' అని అన్నారు. రాహుల్ గాంధీకి వియత్నాం పట్ల ఉన్న అసాధారణ అభిమానంపై రవిశంకర్ ఆందోళన వ్యక్తం చేయగా, మరో బీజేపీ నేత అమిత్ మాల్వియా జాతీయ భద్రత సమస్యల్ని లేవనెత్తారు.

రాహుల్ గాంధీ తరుకుగా విదేశీ పర్యటనల వివరాలను వెల్లడించాలని కాంగ్రెస్‌ని మాల్వియా కోరారు. ''ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కీలక పదవిలో ఉన్నారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నప్పుడు, ఆయన అనేక రహస్య విదేశీ పర్యటనలు జాతీయ భద్రత గురించి తీవ్రమైన ప్రశ్నల్ని లేవనెత్తుతున్నాయి'' అని అన్నారు.


పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సమయంలో రాహుల్ గాంధీ వియత్నాం పర్యటనకు వెళ్లారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణించిన సమయంలో కూడా ఆయన ఆ దేశానికి వెళ్లారు. 7 రోజుల సంతాప దినాలు ఉన్న సమయంలో విదేశీ పర్యటనకు వెళ్లడం ఏంటని ఆ సమయంలో బీజేపీ ప్రశ్నించింది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంతాప దినాల్లో రాహుల్ గాంధీ న్యూఇయర్ వేడుకల కోసం వెళ్లారని బీజేపీ విమర్శించింది. బీజేపీ వాదనలపై స్పందించిన కాంగ్రెస్, రాహుల్ గాంధీ వియత్నాం పర్యటనల్ని సమర్థించింది. ఆ దేశ ఆర్థిక నమూనా అధ్యయనం కోసం వెళ్లారని గతంలో చెప్పింది.

# రోజూ న్యూసెన్స్ చేస్తున్నావ్.. ఏందయ్యా నీ లొల్లి..

## అసహనం ప్రదర్శించిన మండలి ఛైర్మన్

## న్యూసెన్స్ అనే పదం వాడటం కరెక్టు కాదన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**తెలంగాణ బ్యూరో, మార్చి 15 (ప్రజాక్షేత్రం):**



శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శనివారం సభలో అసహనం ప్రదర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుపై కోపాన్ని చూపించారు. 'ఏందయ్యా నీ లొల్లి.. రోజూ న్యూసెన్స్ చేస్తున్నావ్..' అంటూ గద్దింపు ధోరణిలో మాట్లాడారు. సాటి సభ్యుల ముందు తాతా మధును అగౌరవపరిచారు. మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తీరును బీఆర్ఎస్ పార్టీ తప్పుపట్టింది.

సభలో ఛైర్మన్ సుఖేందర్‌రెడ్డి తమ సభ్యుడిని ఉద్దేశించి న్యూసెన్స్ అనే పదం వాడటం కరెక్టు కాదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. దీనిపై ఆమె మండలిలో మాట్లాడుతూ.. సభలో మా సభ్యుడిని ఉద్దేశించి మీరు న్యూసెన్స్ అనే పదం వాడారని, తాను మీకు చెప్పేందుకు పెద్దదాన్ని కాదని, ఆ పదాన్ని దయచేసి రికార్డుల నుంచి తొలగించాలని కోరారు.

కాగా, మండలి ఛైర్మన్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు మీడియా సమావేశం పెట్టనున్నట్లు తెలిసింది. మీడియా సమావేశం పెట్టి స్పీకర్ తీరును విమర్శించనున్నట్లు సమాచారం.

# '4 శాతం ముస్లిం రిజర్వేషన్''.. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ క్లారిటీ..

- శాతం ముస్లిం కోటాపై వివాదం..
- కర్ణాటక ప్రభుత్వంపై బీజేపీ విమర్శలు..
- ఈ రిజర్వేషన్లు కేవలం ముస్లింలకే కాదని డీకే శివకుమార్ క్లారిటీ..

**నేషనల్ బ్యూరో, మార్చి 15(ప్రజాక్షేత్రం) :**



కర్ణాటక క్యాబినెట్ నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ప్రాజెక్టుల్లో ముస్లిం కాంట్రాక్టర్లకు 4 శాతం రిజర్వేషన్ కల్పించడంపై బీజేపీ విరుచుకుపడుతోంది. ముస్లిం వర్గాన్ని సంతృప్తి పరచడానికి, కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతోందని, కాంగ్రెస్ ముస్లిం లీగ్ అంటూ బీజేపీ విమర్శలు గుప్పిస్తోంది.

అయితే, బీజేపీ నుంచి విమర్శలు వచ్చినప్పటికీ 4 శాతం రిజర్వేషన్లకు కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మద్దతు ఇచ్చారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు ఈ విషయంలో మద్దతు ఉంటుందని చెప్పారు. ఈ కోటా ఉద్యోగాలకు, విద్యకు కాదు, ఇది కాంట్రాక్టర్ల కోసమని, రూ. 1 కోటి విలువైన ప్రభుత్వ ప్రాజెక్టులకు బిడ్డింగ్ వేయడానికి ఉద్దేశించబడిందని చెప్పారు. 4 శాతం ముస్లింలకు మాత్రమే అనేదానిని డీకే శివకుమార్ ఖండించారు. ఇది ముస్లింలకు మాత్రమే కాకుండా, అన్ని మైనారిటీ, వెనకబడిన తరగతులకు కూడా వర్తిస్తుందని హుబ్బళ్లిలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన చెప్పారు.

శుక్రవారం, సీఎం సిద్ధరామయ్య రాష్ట్ర బడ్జెట్‌లో ప్రభుత్వ కాంట్రాక్టుల్లో రిజర్వేషన్ ప్రకటించారు. కర్ణాటక పారదర్శకత ప్రజా సేకరణ (KTPP) చట్టానికి సవరణ ద్వారా ఈ రిజర్వేషన్లు కల్పించారు. ఎస్సీ, ఎస్టీ, ఇతర వెనుకబడిన వర్గాలకు కల్పించిన రిజర్వేషన్ల మాదిరిగానే ముస్లింలకు కాంట్రాక్టు పనులలో 4 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మైనారిటీ నాయకులు అభ్యర్థన సమర్పించారు. దీని తర్వాత సిద్ధరామయ్య నేతృత్వంలో మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బిల్లుపై చర్చించారు.

# సోషల్ మీడియా ద్వారా నాకు చాలా ఇబ్బంది ఏర్పడింది

- సోషల్ మీడియా ఎఫెక్ట్ ను సీఎం సభలో మాట్లాడడం మా అందరికీ చాలా రిలీఫ్
- నా ఫోటో లు మార్ఫింగ్ చేసి..మానసిక ఆవేదనకు గురి చేసారు
- సోషల్ మీడియా పోస్ట్ లు కొన్ని సార్లు నన్ను డీమోరల్ చేసాయి : మంత్రి సీతక్క

**తెలంగాణ బ్యూరో, మార్చి 15 (ప్రజాక్షేత్రం):** సోషల్ మీడియా ప్రస్తుతం రాజకీయాల్లో, సామాజిక అంశాల్లో కీలక పాత్ర పోషిస్తోంది. అయితే, దీని ప్రభావం కొన్ని సందర్భాల్లో వ్యక్తిగత జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. ఈ విషయాన్ని తెలంగాణ మంత్రి సీతక్క చిట్ చాట్ లో పంచుకున్నారు.

సీతక్క మాట్లాడుతూ, సోషల్ మీడియా తనకు చాలా ఇబ్బందులు తెచ్చిపెట్టిందని వెల్లడించారు. ముఖ్యంగా, తన ఫోటోలను మార్ఫింగ్ చేసి, మానసికంగా ఆవేదనకు గురిచేసిన ఘటనలు బాధించాయని తెలిపారు. మరికొన్ని పోస్టులు ఆమెను డీమోరలైజ్ చేయడమే కాకుండా, ఆమె రాజకీయ ప్రయాణాన్ని దెబ్బతీసేలా చేశాయని పేర్కొన్నారు.

రాజకీయాల్లో మహిళలకు ఎదగడం అంత తేలికకాదని, అలాంటిది ఒక స్థాయికి వచ్చిన తర్వాత కూడా సోషల్ మీడియా ద్వారా కావాలని ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాను అబద్ధాలు ప్రచారం చేసేందుకు వాడుతుందనీ, నిజమైన వార్తల కంటే తప్పుడు ప్రచారమే ఎక్కువగా జరుగుతోందని ఆరోపించారు.

సీతక్క మాట్లాడుతూ, "సోషల్ మీడియాను నేను ఎప్పుడూ సామాజిక సేవకు ఉపయోగించుకున్నాను. కానీ, అదే ఇప్పుడు నా సమస్యగా మారింది," అని తెలిపారు. కరోనా సమయంలో ఎంతో సేవ చేసినా, తనపై విమర్శలు ఆగలేదని అన్నారు. సోషల్ మీడియా ద్వారా కుటుంబాలపై, వ్యక్తిగత జీవితంపై దాడులు పెరుగుతున్నాయని, బాడీ షేమింగ్, మార్ఫింగ్ ఫోటోలు వంటి దుష్ప్రచారాలను కట్టడి చేయాల్సిన అవసరం ఉందని మంత్రి సీతక్క స్పష్టం



చేశారు.

# ఎండుతున్న వరి పంట





- కన్నీరు మున్నీరవుతున్న రైతులు.
- కోట్ పల్లి ప్రాజెక్టు నీటిని వెంటనే విడుదల చేయాలి.
- అడిషనల్ కలెక్టర్కు వినతి పత్రం అందజేసిన జర్నలిస్టు యాదయ్య.

**పెద్దేముల్ మార్చి 15(ప్రజాక్షేత్రం):** పెద్దేముల్ మండల పరిధిలోని రేగోండి, కొండాపూర్ గ్రామాలలో వరి పంట నీరు లేక పూర్తిగా ఎండిపోయింది. ఎండిన వరి పంటకు నీరు అందించి రైతులను ఆదుకోవాలని శనివారం సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ, తెలంగాణ జర్నలిస్టు ఫ్రంట్ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం కొండాపూర్ మరియు రేగొండికి చెందిన రైతులు రబీలో వరి నాట్లు వేశారు. కొండపూర్ గ్రామంలోని చెరువు నీరు పై నా ఆధారపడి వరి నాట్లు నాటారు. కొన్ని రోజుల వరకు నీరు అంతంత మాత్రంగా అందినప్పటికీ, గత పది పదిహేను రోజుల నుంచి వరి పంటకి నీరు అందకపోవడంతో పంట పూర్తిగా ఎండిపోవడంతో.. కోటిపల్లి ప్రాజెక్టు నుండి వెంటనే కొండాపూర్ చెరువులోకి నీటిని విడుదల చేయాలని వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వై. మహేందర్ మాట్లాడుతూ... కొండాపూర్ చెరువు కింద దాదాపు 200 ఎకరాలలో వరి సాగు చేశారు.ప్రస్తుతం చెరువులో నీళ్లు లేకపోవడంతో నీర వరి పంట పూర్తిగా ఎండిపోయింది. తక్షణమే కోటపల్లి ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేయాలని అడిషనల్ కలెక్టర్ లింగ నాయక్ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా దాదాపు రెండు గ్రామాల్లో రైతులు ఈ వరి సాగు పైన ఆధారపడి జీవన కొనసాగిస్తూ ఉన్నారని ఇప్పుడు వరి పంటకు నీరు అందకపోవడంతో దాదాపు రెండు వందల ఎకరాల పంట మొత్తం ఎండిపోయి చేతికి అందకుండా పోతుందని పేర్కొన్నారు. ఈ రెండు గ్రామాల రైతులందరూ ఈ పొలాలపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని తెలియజేయడం జరిగింది. ప్రస్తుతం రైతులందరూ దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని అధికారులు వెంటనే ఇట్టి సమస్యను పరిష్కరించవలసిందిగా స్థానిక జిల్లా అడిషనల్ కలెక్టర్కు ఫిర్యాదు చేశామని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ కుగా సానుకూలంగా స్పందించి ,అధికారులతో మాట్లాడి రేపటి లోపు నీటినీ విడుదల చేసి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కాగా సమస్య రేపటిలోగా పరిష్కారం కాకపోతే రెండు గ్రామాల రైతులతో కలిసి న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని ,రైతులకు మద్దతుగా ఉంటామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పీఓడబ్లు రాష్ట్ర కార్యదర్శి వై గీత , పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్, తెలంగాణ జర్నలిస్ట్ ఫ్రంట్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూర యాదయ్య , పిడిఎస్యు జిల్లా సభ్యులు జైపాల్, జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ప్రకారం ఉద్యోగ నియామకాలు చేపట్టాలి

- ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని త్వరగా అమలులోకి తీసుకురావాలి.
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ.

**హైదరాబాద్ మార్చి 15 (ప్రజాక్షేత్రం):** సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణకు చట్టం తీసుకువస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు ఎస్సీ వర్గీకరణ ప్రకారమే చేపట్టాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ డిమాండ్ చేశారు. బల్కంపేట ఎల్లమ్మ టెంపుల్ రహదారి మీద అంబేద్కర్ జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్, ఎంఎస్ పి ఆద్వర్యంలో ధర్నాను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవిందు నరేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్రా బిక్షపతి మాదిగలు మాట్లాడుతూ " ఎస్సీ వర్గీకరణ లేకుండా ఉద్యోగాలు భర్తీ చేస్తే ఎస్సీ ఉద్యోగాలన్ని మాలలకే చెందుతాయని అన్నారు.ఎస్సీలలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఎస్సీ వర్గీకరణ లేకపోవడం వల్ల గత 70 ఏళ్లుగా ఉద్యోగ నియామకాల్లో తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. ఈ అన్యాయాన్ని గుర్తించే సుప్రీం కోర్టు అత్యున్నత రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ వర్గీకరణ బలపరుస్తూ చారిత్రక తీర్పును ఇచ్చిందని తెలిపారు. సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత కూడా రాష్ట్ర ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేయాలని ప్రయత్నించడం దారుణమని అన్నారు. మార్చి 17 న ఎస్సీ వర్గీకరణ చట్టం అసెంబ్లీలో పెడతామని ప్రకటించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం అప్పటి వరకు ఉద్యోగ పరీక్షల ఫలితాలు నిలిపివేస్తే ఏమైంది అని ప్రశ్నించారు. ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు తమ పోరాటం ఆగదని అన్నారు. వెంటనే ఎస్సీ వర్గీకరణ చట్టం అసెంబ్లీలో ఆమోదించడంతో పాటు త్వరగా అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు టీవీ నరసింహ, పోరాటాల రాములు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలలో మౌలిక వసతులకు అధిక ప్రాధాన్యత.

- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో దశలవారీగా గ్రామాలను అభివృద్ధి చేస్తాం.
- కోట్ పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎస్ నారాయణ రెడ్డి.
- ఎమ్మెల్యే సహకారంతో జనగాం గ్రామంలో సీసీ రోడ్డు పనులు.



**పెద్దేముల్ మార్చ్15(ప్రజాక్షేత్రం):** తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గ్రామాలలో మౌలిక వసతులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు కోటపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎస్ నారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం పెద్దేముల్ మండల పరిధిలోని.. జనగాం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా రూ.5 లక్షలతో సీసీ రోడ్డు పనులను కోట్ పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువ నాయకుడు మైపాల్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో జనగాం గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. జనగాం గ్రామ అభివృద్ధి కోసం భారీగా నిధులు కేటాయించేందుకు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్తామని స్పష్టం చేశారు.ఇంకా ఏవైనా పెండింగ్ పనులు గాని.. అసంపూర్తిగా ఏవైనా పనులు మిగిలి ఉంటే, వాటిని కూడా పూర్తి చేయడానికి కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో యువ నాయకుడు పి మైపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు జితేందర్ రెడ్డి, తాండూర్ క్రిస్టియన్ మైనారిటీ నాయకుడు కిరణ్ ,మాజీ సర్పంచ్ పటేల్ విజయ్ కుమార్, మాజీ మండల ప్రెసిడెంట్ నర్సింలు శివకుమార్, చెక్కల అనంతయ్య, రామ్ రెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్వాసనను భరించలేకపోతున్నాం

- రోడ్డుపైన జారిపడ్డ మురికి చెత్త.
- నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం.
- అధికారులు స్పందించి ఓవర్లోడ్ లారీలను నియంత్రించాలని మంబాపూర్ గ్రామస్తుల డిమాండ్




**పెద్దేముల్ మార్చి 15(ప్రజాక్షేత్రం):** మండల పరిధిలోని మంబాపూర్ గ్రామం మీదుగా, సుమారు 50 నుంచి 60 లారీల చెత్తను హైదరాబాద్ లోని దమ్మెగూడ డంపింగ్ యార్డ్ నుంచి తాండూరులోని సిమెంట్ ఫ్యాక్టరీలకు సరఫరా చేస్తారు. ఈ క్రమంలో పలుమార్లు మంబాపూర్ గ్రామంలో లారీలనుంచి చెత్త రోడ్డుమీద పడటంతో నిత్యం దుర్వాసనను తట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మంబాపూర్ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం ఉదయం కూడా అధిక బరువుతో చెత్తను తరలిస్తుండగా చెత్త కిందకు జారి నడిరోడ్డు పైన పడింది. దీంతో నిత్యం చౌరస్తాలో వందల మంది బస్సుల కోసం నిలబడే జనాలు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాంబాపూర్ గ్రామ యువకుడు కిరణ్ పేర్కొన్నారు. చెత్త లారీలో నుంచి చెత్త ప్రధాన రోడ్డుపై పడడంతో గ్రామ ప్రజలకు వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది.ఈ విషయాన్ని సంబంధిత అధికారులు పట్టించుకోని లారీల్లో చెత్త తీసుకెళ్లే లారీ డ్రైవర్లకు తగు సూచనలు చేయాలని, చెత్త గ్రామాలలో పడకుండా చెత్తపై టార్పాలిన్ కవర్ కట్టుకొని వెళ్లే విధంగా లారీ డ్రైవర్లకు అధికారులు తక్షణమే తగు సూచనలు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# చిరువ్యాపారుల కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కు వినతి పత్రం



**చౌటుప్పల్ మార్చి 15(ప్రజాక్షేత్రం):** చౌటుప్పల్ పురపాలిక కేంద్రంలోని ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అనుబంధ సంఘమైన చిరు వ్యాపారుల కార్మిక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కేంద్రంలోని రోడ్డుకిరువైపులా ఉన్న చిరు వ్యాపారులకు స్థలం కేటాయించడం పట్ల స్థానిక తహశీల్దార్ పి హరికృష్ణకు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి సామకూర రాజయ్య మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాలుగా జాతీయ రహదారి వెంట ఉన్న సర్వీస్ రోడ్డులో రోడ్డు కిరువైపులా చిరు వ్యాపారం చేస్తున్న వ్యాపారస్తుల కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నారు. రోడ్డు సడలింపు లో భాగంగా వ్యాపారస్తుల దుకాణాలను తొలగించడం పట్ల కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉన్నట్లు తెలిపారు. చిరు వ్యాపారులకు ఇలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయంగా బస్టాండ్ ఆవరణంలోనైనా, మున్సిపల్ ఆఫీస్ ఆవరణంలోనైనా, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో నైన వాళ్లకి స్థలం కేటాయించాలని స్థానిక తహశీల్దార్ పి హరికృష్ణ ను కోరారు. దీని పట్ల సానుకూలంగా స్పందించి తొందర్లోనే పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. వినతి పత్రం అందజేసిన ఐ ఎన్ టి యు సి పురపాలక అధ్యక్షులు ముత్యాల గణేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ చాంద్ పాషా చిరు వ్యాపారుల కార్మిక సంఘం అధ్యక్షులు బోదుల యాదగిరి, వలిగొండ బిక్షం, పింజార వినోద్,శివ,శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# అంకలపూడి డిగ్రీ కళాశాలలో నేషనల్ పైడే దినోత్సవం



**ఏలూరు జిల్లా మార్చి 15(ప్రజాక్షేత్రం):** చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతలపూడిలో నేషనల్ పైడే దినోత్సవం ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతలపూడిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి శ్రీనివాసరావు పైడే గురించి వివరించారు. ఎం జె కె నరేంద్ర కుమార్ మాట్లాడుతూ వృత్తి పరిధి దాని వ్యాస నిష్పత్తిని తెలియజేశారు. గణిత శాస్త్ర శాఖాధిపతి డాక్టర్ డి దేవానంద్ (పై)యొక్క విలువను 3.142 ఎలా వస్తుంది మరియు దాని విశిష్టతను తెలియజేశారు. కళాశాల ఐక్యూఎసి కోఆర్డినేటర్ డాక్టర్ సయ్యద్ మీర్ హసీమ్, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఏ వెంకటేశ్వరరావు (పై)విలువ యొక్క విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మొకిల కేకే ఫుడ్ కోర్ట్ లో అపశ్రుతి – బిర్యానీలో ఈగలు!

- విచ్చలవిడిగా, అక్రమంగా మద్యం అమ్మకాలు, పట్టించుకోని అధికారులు.
- పరిశుభ్రత పాటించని రెస్టారెంట్ లాపై చర్యలు తీసుకోవాలి.




**శంకర్‌పల్లి, మార్చి 15(ప్రజాక్షేత్రం):** శంకర్ పల్లి మండల పరిధిలోని మొకిలలో ఉన్న కె కె ఫుడ్ కోర్టు రెస్టారెంట్ లో ఆహార ప్రమాణాలు ప్రశ్నార్థకంగా మారాయి. కొండకల్ గ్రామానికి చెందిన ఓ యువకుడు ఆ రెస్టారెంట్ నుండి హోం డెలివరీ ద్వారా బిర్యాని ఆర్డర్ చేసుకొని తినే సమయంలో అందులో ఈగలు కనిపించాయని ఆరోపించారు. ఈ ఘటనతో యువకుడు తీవ్ర ఆగ్రహానికి గురయ్యాడు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి పరిశుభ్రత పాటించని రెస్టారెంట్ లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు. స్థానికులు కూడా ఈ విషయంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు త్వరగా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇది ఇలా ఉండగా కె కె ఫుడ్ కోర్టు లో అక్రమంగా మద్యం అమ్మకాలు జోరుగా జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. కేకే ఫుడ్ కోర్ట్ ఇన్చార్జి రాజు (పేరు మార్పు ముస్లిం వ్యక్తి) ఆధ్వర్యంలో అనేక గొడవలకు, కారకుడు అయ్యాడు. తనకు నచ్చని పార్టీ వాళ్లు ఎవరైనా వస్తే ఇష్టానుసారంగా ప్రవర్తించడం, వారిపైన గొడవలకు ప్రేరేపించడం ఇన్చార్జి నైజం. ఇకనైనా అధికారులు చర్య తీసుకొని ఆ డాబాను మూసివేయాల్సిందిగా ప్రజలు కోరుచున్నారు.

# ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్ అప్రజాస్వామికం.



**నారాయణపురం మార్చి 15 (ప్రజాక్షేత్రం):** ప్రభుత్వ అసమర్థతను అసెంబ్లీ వేదికగా ప్రశ్నించిన మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని సమావేశాలను నుంచి సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని బీఆర్ఎస్ నారాయణపురం మండల అధ్యక్షుడు నర్రి నర్సింహ అన్నారు. జగదీశ్ రెడ్డి సస్పెన్షన్‌ను తీవ్రంగా నిరసిస్తూ మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం నారాయణపురం మండల కేంద్రంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. రైతాంగ సమస్యలపై ఓ రైతుగా అసెంబ్లీలో పోరాడుతున్న ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనం అన్నారు. ప్రజాక్షేత్రంలోకి రేవంత్ రెడ్డి వస్తే ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. సస్పెన్షన్‌కు భయపడేది లేదని ప్రజాక్షేత్రంలో ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కొట్లాడుతామన్నారు. తదనంతరం కోతులపురం గ్రామంలో మొదటి విడుతలో ఇందిరమ్మ ఇండ్లుకు అరువురాలైన నోముల శివాని భర్త సుకుమార్ గారికి గ్రామ సభలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రం అందజేసి ఇపుడు ఇండ్లు కట్టుకోవడానికి అధికారులను కలువగ మి యొక్క ఇండ్లు రద్దు చేశారు అని చెపుతున్నారు కావున మండలంలో నిజమైన అరుపులకు ఇండ్లు మంజూరు చేయాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందిస్తూ లేని యెడల మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతాయి అని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల పోరం రాష్ట్ర జేఏసీ అధ్యక్షుడు సుర్వీ యాదయ్య గౌడ్, డిసిసిబి మాజీ డైరెక్టర్ గడ్డం మురళీధర్ రెడ్డి జిల్లా నాయకులు జక్కిడి ధన్వంత్ రెడ్డి, శివరాత్రి విద్య సాగర్, బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు నలపరాజు రమేష్, మాజీ సర్పంచులు మైల యాదవ రెడ్డి, కట్టెల బిక్షపతి, మన్నె చిత్రసేనారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం, లారీ బిక్షం, తిరుమలేశ్, వీరమాళ్ల జంగయ్య, గంగాదేవి సత్తయ్య, వడ్డేపల్లి గలయ్యా, శ్రీనివాస్, రాసల వెంకటేష్, యువజన నాయకులు రాచకొండ గిరి, జక్కిడి యాదిరెడ్డి, బోయ శ్రీరాములు, బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు పగిల్ల శ్రీకాంత్ , బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గుమ్మాల ప్రవీణ్, నోముల సుకుమార్, మహేందర్, చిలివెరు శంకర్, సిరిపంగి గలయ్య, ఎల్లయ్య, పక్కిర్, తదితరలున్నారు.

# నూతన రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ

- ఎన్నో ఏళ్ల కళ నెరవేరింది
- ఏ సంక్షేమ పథకానికైనా రేషన్ కార్డు ప్రధానం
- నిరుపేదల ముఖంలో చిరునవ్వు చూస్తున్నాం
- పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ వెల్లడి



**బషీరాబాద్ మార్చి 15 (ప్రజాక్షేత్రం)** మండల పరిధిలో నూతన రేషన్ కార్డుదారులకు పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ శనివారం బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల కల నెరవేరిందని, ఏ సంక్షేమ పథకానికైనా రేషన్ కార్డు ప్రధానం. గ్రామాలలో చాలామంది రేషన్ కార్డు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం ఏర్పడి ప్రజాపాలనలో దరఖాస్తులను స్వీకరించి రేషన్ కార్డులను జారీ చేసిందని, నిరుపేదలు చాలామంది సంక్షేమ పథకాలు అందక నిరాశలో ఉన్నారని, గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని దుయ్యబట్టారు. కానీ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే నిరుపేదల ముఖంలో చిరునవ్వు చూ స్తున్నామని వెల్లడించారు. కాగా ప్రజల సహకారంతో రాబోయే కాలంలో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్ పాలన శూన్యం ఇస్తారాజంగా సెక్రటరీలు



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 15 (ప్రజాక్షేత్రం):** సర్పంచుల కాలం ముగిసినప్పటినుండి ప్రభుత్వం, గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్ల పాలన కొనసాగుతుంది, సెక్రటరీలు, గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్మికుల వద్ద ఉండి నాణ్యతమైన పనులు చేయించవలసిన బాధ్యత సెక్రటరీలపై ఎంతైనా ఉంది. కానీ సెక్రటరీలు, పంచాయతీ కార్యాలయానికి, ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో, తెలియని పరిస్థితి దాపురించింది. సెక్రటరీలు, గ్రామ విధుల్లో మురుగు కాలువలు శుభ్రంగా ఉన్నాయా, లేదా, గ్రామాల్లో సాయంత్రం సమయానికి దోమల బెడద, అధికంగా ఉన్నప్పటికీ కూడా సెక్రటరీలు బాధ్యత వహించి బ్లీచింగ్ పౌడర్ లేదా సాయంత్రం దోమల నివారణ మందులను చల్లాల్సి ఉంటుంది. కానీ వారు మాత్రం అటువంటి పాపన ఏనాడు కూడా పోలేదు. గ్రామపంచాయతీకి వచ్చామా, వెళ్ళామా, అనే మాటలకు తప్ప గ్రామ అభివృద్ధిని పట్టించుకోని పరిస్థితులు ప్రస్తుతం దాపురించాయి. ముఖ్యంగా షాబాద్ మండల పరిధిలోని తాళ్లపల్లి దళితవాడలో రోడ్లపై మురికి నీరు ప్రవహిస్తున్నప్పటికీ సెక్రెటరీకి మాత్రం, నాకెందుకులే అని వెళ్ళిపోతున్నారు. రాత్రి సమయాల్లో దోమలతో అనేక ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు స్పెషల్ ఆఫీసర్ల పై సెకరెటరీలపై దుమ్మెత్తి పోస్తున్నారు. సెక్రటరీలు సమయపాలన పాటించకుండా వెళ్ళిపోతున్నప్పటికీ పై అధికారుల పర్యవేక్షణ లేదని చెప్పాలి. తాళ్లపల్లి, తిమ్మారెడ్డి గూడ, గ్రామాల్లో పరిశుభ్రతను కాపాడవలసిన బాధ్యత సెక్రటరీలపై ఎంతైనా ఉంది కానీ వారు మాత్రం ఏనాడు కూడా గ్రామం వీధుల్లోక మాత్రం వచ్చిన దాఖలు లేవు, ఇప్పటికైనా గ్రామ సెక్రటరీలు రోడ్లపై మురుగునీరు ప్రవహిస్తున్నప్పటికీ దాన్ని మరమ్మతులు చేపట్టవలసిన బాధ్యత స్పెషల్ ఆఫీసర్ పై ఉందని ఆయా గ్రామాల ప్రజలు ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు.

# నేడు శంకర్ పల్లి లో కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టి బొమ్మలను దగ్ధం చేయాలని పిలుపునిచ్చిన:భీమ్ భరత్



**శంకర్ పల్లి మార్చి 15(ప్రజాక్షేత్రం):** అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏకవచనంతో మాట్లాడి సభ మర్యాదను మంట కలిపినందుకు నిరసనగా నేడు ఆదివారం ఉదయం శంకర్‌పల్లి మున్సిపల్, మండల కేంద్రంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్ ఆధ్వర్యంలో కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మలను దగ్ధం చేయాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల, మున్సిపల్ ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని భీమ్ భరత్ కోరారు.

# ఎస్సీ వర్గీకరణ ప్రకారం ఉద్యోగ నియామకాలు చేపట్టాలి

**ఎమ్మెస్పీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అబ్రహం మాదిగ**



**జహీరాబాద్ మార్చి 15(ప్రజాక్షేత్రం):**ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని త్వరగా అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ జహీరాబాద్ తహసీల్దార్ కార్యాలయం ముందు న్యాల్కల్ మండల ఇంచార్జి డి జైరాజ్ మాదిగ, జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఉల్లాస్ మాదిగ సమన్వయంతో 4వ రోజు దీక్షను మాదిగ జర్నలిస్ట్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి కె నవీన్ కుమార్, ఏం రత్నం దీక్ష సాక్షి న్యూస్ ఎడిటర్, అర్ నర్సింములు, పెన్ గన్ ఎడిటర్, జగన్ చట్టం న్యూస్ రిపోర్టర ప్రారంభించారు. అబ్రహం మాదిగ ఎమ్మెఎస్పీ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ లేకుండా ఉద్యోగాలు భర్తీ చేస్తే ఎస్సీ ఉద్యోగాలన్ని మాలలకే చెందుతాయని అన్నారు. ఎస్సీలలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఎస్సీ వర్గీకరణ లేకపోవడం వల్ల గత 70 ఏళ్లుగా ఉద్యోగ నియామకాల్లో తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. ఈ అన్యాయాన్ని గుర్తించే సుప్రీం కోర్టు అత్యున్నత రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ వర్గీకరణ బలపరుస్తూ చారిత్రక తీర్పును ఇచ్చిందని తెలిపారు. సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత కూడా రాష్ట్ర ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేయాలని ప్రయత్నించడం దారుణమని అన్నారు. మార్చి 17న ఎస్సీ వర్గీకరణ చట్టం అసెంబ్లీలో పెడతామని ప్రకటించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం అప్పటి వరకు ఉద్యోగ పరీక్షల ఫలితాలు నిలిపివేస్తే ఏమైంది అని ప్రశ్నించారు. వెంటనే ఎస్సీ వర్గీకరణ చట్టం అసెంబ్లీలో ఆమోదించడంతో పాటు త్వరగా అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. దీక్షకు మద్దతును తెల్పినవారు గొల్ల లక్ష్మణ్ యాదవ్ సంఘం ఝరాసంగం అధ్యక్షులు, ముక్కన్ గారి మధులు ఈ కార్యక్రమంలో టీంకు మాదిగ, ప్రేమ్ కుమార్, రవికుమార్, సుకుమార్, మాణిక్, సుమన్, నిర్మల్, సుదర్శన్, సురేష్, అరుణ్, సుమన్, లాలప్ప, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల బలంతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి చిత్తశుద్ధి ఉంటే వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

**బోడ సునీల్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్.**

**సూర్యపేట మార్చి 15 (ప్రజాక్షేత్రం):**జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ మార్చి 9 నుండి నిరావధిక దీక్షలు చేపట్టారు. 7 వ రోజు కొనసాగుతున్న సందర్భంగా ఈ దీక్షలో ముఖ్యఅతిథిగా ఎంఆర్ఎఫ్ఏ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ బోడ సునీల్ మాదిగ, మరియు మహాజన సోషలిస్టు పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చింత వినయ్ బాబు మాదిగలు వారు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై మహాజననేత ఆరోగ్యశ్రీ పథక స్ఫూర్తిదాత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అలుపెరుగని పోరాటం చేసి వర్గీకరణ సుప్రీంకోర్టు ద్వారా తీర్పు తెచ్చే విధంగా ఉద్యమించాం తీర్పు వెలుగడ్డ వెంటనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో ముందు అమలు చేస్తామని ప్రకటించి నేటి వరకు అన్ని ఉద్యోగ నియమకాలని చేపడుతూ మాదిగ మాదిగ ఉపకులాలకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగల బలంతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి నీకు చిత్తశుద్ధి ఉంటే వర్గీకరణకు వెంటనే చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. 7వ రోజు దీక్ష కు మాదిగ లాయర్ల ఫెడరేషన్ (ఎంఎల్ఎఫ్) ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు డప్పుకు మల్లయ్య మాదిగ, మరియు ఊటుకూరి సైదులు మాదిగ, చింత శ్రీనివాస్ మాదిగ సంఘీభావం తెలిపారు. నేటి దీక్షలో ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి నాయకులు సమన్వయకర్త చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బొజ్జ సైదులు మాదిగ, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు బొజ్జ వెంకన్న మాదిగ, నియోజకవర్గం కళానేతల ఇన్చార్జి గంట బిక్షపతి మాదిగ, మాదిగ యువసేన జిల్లా నాయకులు పనికేర గణేష్ మాదిగ, వల్దాస్ నాగేంద్రబాబు మాదిగ ఎమ్మార్పీఎస్, నాయకులు దాసరి సత్యం మాదిగ, బొజ్జ సత్యం మాదిగ, పంతం లింగన్న మాదిగ, కొంగర సైదులు, పత్తేపురం సందీప్ మాదిగ, కొండ రవి మాదిగ, యాతాకుల ప్రీతం రాజ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## జీలుగుమిల్లి రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి.

**జీలుగుమిల్లి, మార్చి 15(ప్రజాక్షేత్రం):**రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలం తిరుమల కుంట వద్ద ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో జీలుగుమిల్లి మండలం గంగన్న గూడెంకు కొరసా సత్తిబాబు (35) మృతి చెందారు. ప్రమాదంలో మరో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి.



## ప్లాస్టిక్ ను నిషేధిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**షాద్ నగర్ మార్చి 15(ప్రజాక్షేత్రం):**ప్లాస్టిక్ ను నిషేధిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అంటూ చింతలపూడి శాసనసభ్యులు రోషన్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఫైర్ స్టేషన్ పరిశుద్ధ కార్యక్రమంలో పాల్గొని అనంతరం మొక్కలునాటారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ఆయన సూచించారు. ప్లాస్టిక్ వస్తువులు భూమిలో విలీనం కావడానికి 1000 సంవత్సరాలు కాలం పడుతుందని దానివల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని ప్రజలు ప్రమాదాన్ని గుర్తించాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యం పెంపొందుతుందని రోషన్ కుమార్ హితవు పలికారు. ప్రతి నెల మూడో శనివారం అన్ని గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా తమ పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు బాధ్యతతో కార్యాలయ ప్రాంగణాలను శుభ్రపరుచుకోవాలని రోషన్ కుమార్ గసూచించారు.



## ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన సోము వీర్రాజును శుభాకాంక్షలు తెలిపిన కూటమి నాయకులు




**ఏలూరు జిల్లా మార్చ్ 15 (ప్రజాక్షేత్రం):**కూటమి నాయకులు, ఎమ్మెల్సీగా రెండవసారి ఎన్నికైన వీర్రాజు గారు శాసనమండలిలో కూటమి తరుపున ప్రజా సమస్యలపై పోరాడుతారని ఆశిస్తున్నాం మీపై నమ్మకంతో ఎమ్మెల్సీగా ఎంపిక చేసిన కూటమి ప్రభుత్వంకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ఎస్ఎస్ చక్రధర్ రావు, లింగపాలెం మండల భారతీయ జనతా పార్టీ ప్రతినిధి కుర్ర వెంకట సుబ్రహ్మణ్యేశ్వర వరప్రసాద్, సాయి కృష్ణ, తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు పల్లి శ్రీను, బోగోలు గ్రామ తెలుగుదేశం అధ్యక్షులు బొంతు గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల కోసం పనిచేసేనాయకులను ఎన్నుకోండి:సిపిఎం



**వలిగొండ మార్చి 15(ప్రజాక్షేత్రం):**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నిరంతరం ప్రజల కోసం పనిచేసే నాయకులను ప్రజాప్రతినిధులుగా ఎన్నుకొని డబ్బు ,మద్యం, కులబలానికి లోనుకాకుండా ప్రజలే స్వచ్ఛందంగా వాటన్నిటిని అరికట్టాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి స్వామి లు అన్నారు. శనివారం రోజున మండల పరిధిలోని వరకట్పల్లి, గ్రామానికి ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికలు ఓటర్ చైతన్యం పై నిర్వహిస్తున్న కళాయాత్ర చేరుకున్న సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజల కోసం పనిచేసే వారు కాకుండా విచ్చలవిడి డబ్బులు, మద్యం, పంపిణీ చేసి ప్రజాప్రతినిధులుగా గెలిచేందుకు అనేకమంది ముందుకు వస్తున్నారని వారందరి పట్ల అప్రమత్తంగా ఉంటూ నిరంతరం ప్రజల్లో ఉండే ప్రజా నాయకులను ఎన్నుకొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ ధన,కుల రాజకీయాలను ఎదిరించాలని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, మరియు ప్రతిపక్షం ఒకరినొకరు తిట్టుకుంటూ కాలం గడుపుతున్నారన్నారు గ్రామాల్లో స్థానిక ఎన్నికలు నిర్వహించక పోవడంతో ప్రజాప్రతినిధులు లేక నిధులు రాక గ్రామాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుంటే వారికి ఏమాత్రం పట్టడం లేదని విమర్శించారు మార్చి నెలలోనే విపరీతమైన ఎండల తీవ్రత పెరిగి భూగర్భ జలాలు అడుగంటుతూ తాగు, సాగునీరు దొరకలేని పరిస్థితులు గ్రామాల్లో ఏర్పడుతున్నాయని వెంటనే ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి నీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివ ఈర్లపల్లి ముత్యాలు, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి గూడూరు బుచ్చిరెడ్డి నాయకులు మెట్టు రవీందర్ రెడ్డి చేగూరి నరసింహ, రొండి మల్లేశం, చేకూరి రాములు, రొండి రాములు, ప్రజానాట్యమండలి కళాకారులు శ్రీ కృష్ణ, భూపతి రాములు, సంపత్, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి కొరతను నివారించాలని పంచాయతీ కార్యదర్శి కి సిపిఎం వినతి పత్రం.



**వలిగొండ మార్చి 15(ప్రజాక్షేత్రం):**వలిగొండ మండల పరిధిలోని తుర్కపల్లి సిపిఐఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్నందున నీటి కొరత ఏర్పడుచున్నదని గ్రామంలోని వివిధ వార్డులలో నీటి కొరత తీవ్రంగా ఉండటంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఇప్పుడే ఈ రకంగా ఉంటే రాబోయే ఏప్రిల్, మే నెలలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుంది కాబట్టి గ్రామంలో ఉన్న మంచినీటి కొరత ను నివారించేందుకు తక్షణమే స్పందించాలని సమస్యలకు పరిష్కారం చూపాలని సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం గ్రామ శాఖ కార్యదర్శి పలుసం స్వామి సహాయ కార్యదర్శి తుమ్మల నరసింహ రెడ్డి సిఐటియు జిల్లా నాయకులు రాధారపు మల్లేశం సల్ల ఐలయ్య పలుసం మచ్చ గిరి వట్టిపల్లి రాజు సల్ల రాజయ్య పలుసం చంద్రమౌళి యాస శంకర్ రెడ్డి పావిరాల యాదయ్య పాల్గొన్నారు.

## తోలు ఉత్పత్తిదారులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**పాలడుగు నాగార్జున సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డిమాండ్**



**నాంపల్లి,మార్చి 15(ప్రజాక్షేత్రం):**నాంపల్లి మండలం చిట్టెంపాడుగ్రామాంలో నిరుపేదలుగా ఉన్న దళితులు గత 40 ఏళ్లుగా తోలు ఊనకం ఉత్పత్తి మీదనే ఆధారపడిన 40 కుటుంబాల ను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. ఈరోజు నాంపల్లి మండలం చిట్టెంపహాడ్ గ్రామంలో సిపిఎం మండల కమిటీ పోరు బాటలో భాగంగా తోలు ఊనకం దారుల కుటుంబాలను కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన పాలడుగు నాగార్జున మాట్లాడుతూ ఎంతో శ్రమకోర్చి తోలును సేకరించిన ఉత్పత్తి చేయడానికి అవసరమైన ముడి సరుకులు దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తంగేడి చెక్క కొరత తీవ్రంగా ఉందని కనీసం నీటి వసతి లేదని సొంత భవనం కూడా లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులకు పడుతున్నామని వారు తమ ముందు గోడు వెళ్ళబోసుకోవడము జరిగింది. ప్రభుత్వాలు మారినప్పుడు అనేక వాగ్దానాలు చేయడం తప్ప దళితులకు తోలు ఉత్పత్తిదారుల పైన కనీసం శ్రద్ధ లేదని అన్నారు. దళిత బంధు అంబేద్కర్ పేర్లు మారినై తప్ప దళితులకు వన వూరిందేమీ లేదని తెలిపారు తంగేడు చెట్ల పెంపకానికి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా చిట్టెంపహాడ్ గ్రామ దళితుల సమస్యలపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తోళ్ల పరిశ్రమలకు ప్రత్యేక భవనము నిర్మించినప్పటికీ శిధిలావస్థకు చేరిందని ప్రభుత్వము నిధులు కేటాయించి 20 లక్షలతో భవనం నిర్మాణం చేయించాలని కోరారు. తోలు ఉత్పత్తి కొనసాగించుటకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ప్రత్యేకంగా ప్రతి కుటుంబానికి ఐదు లక్షల నిధులు కేటాయించి ఆదుకోవాలని కోరారు. తోలు ఉత్పత్తి చేసిన తర్వాత మార్కెట్ సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రభుత్వం లిడ్ క్యాప్ ద్వారా అవసరమైన యంత్ర పరికరాలను కూడా అందించాలని తెలియజేయడం జరిగింది ఈనెల 24 25 తేదీల్లో నాంపల్లి మండల తహసిల్దార్ కార్యాలయం ముందు జరిగే రిలే నిరాహార దీక్షలు జయప్రదం చేయాలని అదే విధంగా ఈనెల 28న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## రంగాపురం విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర.



**ఏలూరు జిల్లా మార్చి 15(ప్రజాక్షేత్రం):**లింగపాలెం మండలంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా రంగాపురం సెక్షన్ ఆఫీసు నందు ఏఈ కూచిపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సెక్షన్ స్టాఫ్ అంతా కలిసి పాల్గొని విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలోని చెత్తా స్వయంగా క్లియర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్ స్టేషన్ ఆఫీస్ స్టాఫ్ అందరు పాల్గొనడం జరిగినది.

## కన్న బిడ్డల ప్రాణం తీసిన కసాయి తండ్రి

**కాకినాడ మార్చి 15(ప్రజాక్షేత్రం):**కన్నబిడ్డలను ఉన్నతంగా తీర్చిదిద్దాల్సిన తండ్రి ఎందుకో పిల్లల చదువులపై బెంగపడి ప్రాణాలు తీశాడు.. అత్యంత క్రూరంగా వారి జీవితాలను చిదిమివేశాడు. కాళ్లూ చేతులను తాళ్లతో కట్టేసి, నీళ్ల బకెట్లలో తలలు ముంచి ఊపిరి తీశాడు. చివరకు తాను కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. చదువుల్లో వెనకబడ్డారని ఇద్దరు పిల్లలను చంపేసి.. ఆపై తండ్రి ఆత్మహత్య చేసుకున్న ఈ దారుణ ఘటన కాకినాడ జిల్లా సర్పవరం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.. పిల్లల కాళ్లు చేతులు తాళ్లతో కట్టి నీళ్ళల్లో ముంచి తండ్రి చంద్ర కిషోర్ చంపిన తీరు అందరినీ.. భయభ్రాంతులకు గురిచేసింది. ఇద్దరు పిల్లలను చంపి తర్వాత తాను ఉరివేసు కుని ఆత్మహత్య చేసు కున్నాడు.. పోటీ ప్రపంచంలో పిల్లలకు భవిష్యత్తు లేదని, అందుకే వారిని చంపి తాను ఆత్మహత్య చేసుకున్నట్లు చంద్రకిషోర్ సూసైడ్ నోట్ లో రాశాడు. వివరాల ప్రకారం.. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడేనికి చెందిన వానపల్లి చంద్రకిశోర్ కాకినాడ జిల్లా వాకల పూడిలోని ఓ ఎన్ జి సి ఆఫీస్‌లో అసిస్టెంట్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్నాడు. అయితే పిల్లలు చదువులో వెనుకబడి ఉండటంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. హోలీ పండుగ సందర్భంగా భార్య తనూజను, ఇద్దరు కుమారులు జోషిల్, నిఖిల్‌ను తీసుకుని చంద్రకిశోర్ తన ఆఫీస్‌కి వెళ్లాడు. అనంతరం పిల్లలకు యూనిఫాం కొలతలు తీయించడానికి టైలర్ వద్దకు తీసుకెళ్తున్నాని చెప్పి, భార్యను ఆఫీస్ లోనే ఉండమని నమ్మించి ఇద్దరు పిల్లలను తీసుకోని చంద్రకిశోర్ ఇంటికి వెళ్లాడు. ఇద్దరు పిల్లలను ఇంటికి తీసుకెళ్లిన తర్వాత.. చంద్రకిషోర్ పిల్లల కాళ్లు, చేతులు కట్టేసి నిండా నీళ్లు ఉన్న బకెట్లలో తలలు ముంచి హత్య చేశాడు.. ఆపై తాను ఉరి వేసుకుని సూసైడ్ చేసుకున్నాడు. ఎంతసేపటికీ భర్త రాకపోవడంతో తోటి ఉద్యోగులతో కలిసి తనూజ ఇంటికి వెళ్లింది. కిటికీ నుంచి చూడగా భర్త, పిల్లలు విగతజీవులుగా కనిపించడంతో కన్నీరు మున్నీరుగా విలపించింది. ఇద్దరు పిల్లలను హత్య చేసి చంద్రకిషోర్ ఆత్మహత్య చేసుకోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.



## ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో పారుపల్లి పాఠశాల లో మధ్యాహ్న భోజనం పై తనికీ చేసిన ఎన్ ఎస్ యు ఐ నాయకులు కందుకూరి శీను



**రాజపేట,మార్చి 15(ప్రజాక్షేత్రం):**జెడ్పీ ఎచ్ ఎస్ పారుపల్లి పాఠశాల లో మద్యాహ్నం భోజనం పిల్లలతో కలిసి భోజనం చేసి ఎలా ఉందో తెలుసుకోని మేను అడిగి మేను ప్రకారం పేడుతున్నార లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు కందుకూరి శ్రీను మోత్కుపల్లి ఈశ్వర్ ఎర్రళ్ల రాజ్ కుమార్ మొగిలిపాక సాగర్ చంటి పాల్గొనడం జరిగింది.

## శిథిలావస్థకు చేరువలో అయిజ ప్రభుత్వ ఆసుపత్రి.

**అయిజ మార్చి 15(ప్రజాక్షేత్రం):**


భారతీయ జనతాపార్టీ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు ఎస్ రామచంద్రారెడ్డి, అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి మరియు నాయకులతో కలిసి ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా రామచంద్రారెడ్డి అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రి భవనం శిథిలావస్థకు చేరింది. దాదాపు అన్ని చోట్ల ఆసుపత్రి భవనంలో పెచ్చులూడుతోంది. పలు గదుల్లో పైకప్పు పెచ్చులూడి రోగులు, వైద్యులపై పడుతున్నాయి. వర్షాకాలంలో గదుల్లోకి నీరు చేరుతోంది. కనీస మరమ్మతులు కూడా చేయకపోవడంతో రోజు రోజుకు దెబ్బతింటున్నాయి పాలకులు పట్టించుకోకపోవడంతో మరమ్మతులు చేసేందుకు వీలులెనటువంటి పరిస్థితులు ఏర్పడ్డాయి. చాలా గదుల్లో గోడలు నెర్రెలు భారాయి. పైకప్పు దెబ్బతిని పెచ్చులుడుతున్నాయి. స్లాబ్ లో ఇనుప కడ్డీలు తుప్పు పట్టి, విరిగి బయటకి కనిపిస్తున్నాయి. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు మరియు సిబ్బంది భయాందోళనలో ఉన్నారు రాష్ట్ర ప్రభుత్వం 30 పడకల భవనం నిర్మాణంలో ఉన్న పనులను గాలికొదిలేశారు. ఇప్పటికైనా అధికారులు ప్రజల ప్రాణాల దృశ్య, మరమ్మతులపై దృష్టి సారించాలని, 30 పడకల ఆసుపత్రిని ఉపయోగంలోకి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, వీరేష్ గౌడ్, నరసింహులు, రఘు, రాజశేఖర్, చిన్ని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ మోడల్ ఇంటిని ఆవిష్కరించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ జిల్లా మార్చి 15(ప్రజాక్షేత్రం):**రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు ప్రతిష్టాత్మకంగా నిర్మించి ఇస్తున్న ఇందిరమ్మ ఇండ్లపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని గృహ నిర్మాణ శాఖ అధికారులకు ఆదేశం ప్రతి నియోజకవర్గానికి మొదటి విడతగా 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన ప్రభుత్వం



# మాదిగలకు న్యాయం చేయడం రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత

- **ఎస్సీ వర్గీకరణ లేకుండానే తెలంగాణలో ఉద్యోగ ఫలితాలను విడుదల చేస్తూ రేవంత్ రెడ్డి సర్కార్ మాదిగ మరియు మాదిగ ఉపకులాలకు నమ్మకద్రోహం చేసింది.**
- **ప్రస్తుతం నడుస్తున్న అసెంబ్లీలో సంపూర్ణమైన వర్గీకరణ చట్టాన్ని తక్షణమే తీసుకు రావాలి.**

**నల్గొండ,శాలిగౌరారం,మార్చి 15(ప్రజాక్షేత్రం):**ఎస్సీ వర్గీకరణ లేకుండానే తెలంగాణలో ఉద్యోగ పరీక్ష ఫలితాలను విడుదల చేస్తూ రేవంత్ రెడ్డి సర్కార్ మాదిగలకే కాకుండా మెజార్టీ ఎస్సీ కులాలకు తీరని ద్రోహం చేసిందని ఒకవైపు అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ పై చట్టం చేస్తామని చెప్తూనే ఆగమేఘాల మీద గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3,హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు,ఎక్స్టెన్షన్ ఆఫీసర్ల పరీక్షా ఫలితాలను విడుదల చేస్తూ నమ్మిన జాతిని నయవంచనకు గురి చేసిందని ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జీ కారుపాటి అంబేద్కర్ మాదిగ మండిపడ్డారు.


శాలిగౌరారం మండల కేంద్రంలో SC వర్గీకరణ లేకుండానే తెలంగాణలో విడుదల చేస్తున్న ఉద్యోగ పరీక్ష ఫలితాలు వాయిదా వేయాలని,వర్గీకరణ ప్రకారమే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని,ప్రస్తుతం నడుస్తున్న అసెంబ్లీ సమావేశాల్లో సంపూర్ణమైన వర్గీకరణ చట్టాన్ని తేవాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్, ఆధ్వర్యంలో చేస్తున్న నిరవధిక నిరసన నిరాహార దీక్షలు నేటితో నాల్గవ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షకు ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ ఇంచార్జీ కారుపాటి అంబేద్కర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ.. ఎస్సి వర్గీకరణ చేయడం రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత అని, మాదిగల వల్ల రేవంత్ రెడ్డి రాజకీయంగా లాభపడ్డడు జెడ్పీటీసీ నుండి ముఖ్యమంత్రి వరకు ఎదిగిండు కానీ రేవంత్ రెడ్డి వలన మాదిగలకు ఒరిగింది ఏమి లేదని అన్నారు.తన సీటును కాపాడుకోవడం కోసం మాలల ఒత్తిడికి తలొగ్గి ఇచ్చిన మాటను తప్పి దిగజారుడు రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్గా రేవంత్ రెడ్డి నిలిచిపోయాడని గుర్తు చేశారు



ఈ దీక్షలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బట్ట శ్రీను, బట్ట సైదులు,బాకీ వెంకన్న, మొలుగూరి సోమయ్య, వేముల శ్రీకాంత్, కొక యాదయ్య,బట్టి రఘు, దేవరకొండ మస్తాన్, తోటకూరి సతీష్, బట్ట తిరుమలేష్, మాచర్ల కళ్యాణ్, చింతల సతీష్ మాచర్ల వెంకన్న బట్ట బిక్షం, దేవరకొండ లక్ష్మణ్, దేవరకొండ సైదులు మాదిగలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు మెరుగైన వైద్యం అందించాలి: ఎమ్మెల్యేశ్రీ రేగం మత్స్యలింగం

**విశాఖపట్నం,మార్చి 15(ప్రజాక్షేత్రం):**విశాఖపట్నం (కే జి యెచ్)లోని ఎమ్మెల్యే మత్స్యలింగం సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా సూపరిండెంటెండ్ డా|| శివనంద్ కి మర్యాదపూర్వకంగా కలిసి గిరిజనులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. గిరిజన ప్రాంత ప్రజలు నిరక్షరాస్యులు ఎక్కువగా ఉంటారు. వారు చెప్పుకోలేని స్థితిలో ఉన్న వారి సమస్యలను అర్థం చేసుకొని ప్రత్యేక శ్రద్ధ చూపి మెరుగైన వైద్యం అందించడానికి కృషి చేయాలని కోరారు.



## కృత్రిమ మేధతో విద్య ప్రమాణాలు మేరుగుపడతాయి:జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు

**చివ్వెంల,మార్చి 15(ప్రజాక్షేత్రం):** కృత్రిమ మేధతో విద్య ప్రమాణాలు మెరుగుపడతాయని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. శనివారం చివ్వేంల మండలం వట్టి ఖమ్మం పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఎ ఐ (కృత్రిమ మేధ) ల్యాబ్ ని జిల్లా విద్య శాఖధికారి అశోక్ తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు ప్రారంభించారు.ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ పి రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రాధమిక విద్య బలోపేతం చేయుటకు ప్రాధమిక పాఠశాలలో వెనకబడిన 3,4,5 తరగతులలోని సి గ్రేడ్ 10 మంది విద్యార్థులకి బేసిక్ మ్యాథ్స్,ఇంగ్లీష్ నేర్చుకోవటం తోపాటు వారిలో విద్య ప్రమాణాలు మెరుగునకు ఎ ఐ భోదన ఎంతో సహాయ కారిగా పని చేస్తుందని అన్నారు.ఎ ఐ ఆధారిత విద్య అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్య ప్రమాణాలు పెంచుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు కూడా వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారిని సి గ్రేడ్ నుండి ఎ,బి గ్రేడ్ లకి అప్ గ్రేడ్ అయ్యేలా చూడాలని తెలిపారు.తదుపరి వెనుకబడిన విద్యార్థులు కాకుండా మిగిలిన నాల్గవ తరగతి విద్యార్థులచే తెలుగు, ఇంగ్లీష్ సబ్జెక్ట్ లు చదివించగా బాగా చదవటం తో అదనపు కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ కృష్ణయ్య,ఎం ఈ ఓ రమణ,జడ్పీ హెచ్ ఎస్ హెచ్ యమ్ శ్రీనివాస్, ప్రాధమిక పాఠశాల హెచ్ యమ్ దయమణి, ఉపాధ్యాయులు పూర్ణ చంద్ర శేఖర్, సైదులు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## వరి పంటలో అగ్గితెగులు, సుడిదోమ,కంపునల్లి తెగుళ్లను గుర్తించిన వ్యవసాయ అధికారి.

**చివ్వేంల,మార్చి 15 (ప్రజాక్షేత్రం):**మండలంలోని గాయంవారిగూడ రెవెన్యూ పరిధిలోని వరి పంట పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి జి.శ్రీధర్ రెడ్డి. వరి పంటలో అగ్గితెగులు, సుడిదోమ, కంపు నల్లి తెగుళ్లను గుర్తించడం జరిగినదని ,సస్య రక్షణ చర్యలుచేపట్టాల్సిందిగా సూర్యాపేట జిల్లా వ్యవసాయ అధికారి తెలియపరచారు. గత వారం రోజుల నుంచి రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గి,చలి పెరగడం వల్ల అగ్గి తెగులు వృద్ధి ఎక్కువ అయింది.గుర్తించిన వెంటనే నివారణకి యూరియా వేయటం ఆపేయాలి.అలాగే పొలంలో మరియు గట్ల మీద ఉన్న కలుపు మొత్తాన్ని తీసేయాలి, చివరగా ట్రై సైక్లోజోల్ 0.6 గ్రాములు లేదా ఐసోప్రోథాయిలిన్ 1.5 ml లేదా కాసుగామైసిన్ 2.5 ml లేదా ట్రైఫ్లోక్సిస్ట్రోబిన్ + టేబ్యుకొనజోల్ 0.8 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. సుడిదోమ నివారణకు డైనోట్ ఫ్యూరాన్ 0.4 గ్రాములు లేదా బ్యూప్రో పెజిన్ 1.6 ml లేదా పైమెట్రోజెయిన్ 0.6 గ్రాములు లేదా ఫ్లోనికామైడ్ 0.4 గ్రాములు దుబ్బుల మొదల్లు తడిచేలాగా పిచికారి చేయాలి,అలాగే కంపునల్లి నివారణకు క్లోరిపైరీఫాస్ 2.5 ml లేదా మలాథియాన్ 2 ml నీటికి కలిపి కంకులు, దుబ్బులు మొత్తం తడిచేలాగా పిచికారి చేయాలి.ఈ కార్యక్రమం లో చివ్వేంల మండల వ్యవసాయ అధికారి డి. వెంకటేశ్వర్లు ,వ్యవసాయ విస్తరణ అధికారి బి. శైలజ,రైతులు బాణోత్ సోమాని,హేమ,వెంకన్న, జాంల మరియు తదితరులు పాల్గొన్నారు.



## కొడుకు పై కేసు కావడంతోనే అసత్య ఆరోపణలు

**చివ్వేంల,మార్చి 15(ప్రజాక్షేత్రం):**తన కొడుకు పై కేసు అయిందన్న కారణంతోనే చివ్వెంల మండలం కుడకుడ గ్రామానికి చెందిన వల్లాల రమణ స్థానిక ఎస్ఐపై అసత్య ప్రచారం చేస్తుందని సూర్యాపేట రూరల్ సిఐ జి రాజశేఖర్ తెలిపారు.మార్చి 12 న కుడ కుడ గ్రామానికి చెందిన వల్లాల శివరామకృష్ణ తండ్రి జానకి రాములు అనే అతను కత్తి తీసుకుని వచ్చి తన ఇంటిలోనికి అక్రమంగా ప్రవేశించి, మహిళపై దాడి చేసి విచక్షణ రహితంగా కొట్టి తాను కట్టే గోడకు అడ్డం వస్తే చంపుతానని బెదిరించి ఇంటిలోని వస్తువులను ధ్వంసం చేసినారని అతని ఇంటి పక్క వారైనా కొత్త శైలజ భర్త సైదులు అనే ఆమె శివరామకృష్ణ పై దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసిన చివ్వెంలా ఎస్ ఐ పరిశోధన నిమిత్తం కొత్తపల్లి శైలజ ఇంటి వద్దకు వెళ్లి విచారణ చేయనైనది.వల్లాల శివరామకృష్ణ వల్లాల రమణ కొడుకు కాగా తన కొడుకు పై కేసు నమోదు అయ్యిందన్న కారణంతో,అధికారులను తప్పుదోవ పట్టించేందుకు వల్లాల రమణ అసత్య



ఆరోపణలు చేస్తుందని తెలిపారు.వల్లాల శివరామకృష్ణ మరియు అతని కుటుంబ సభ్యులపై 2024 సంవత్సరంలో కూడా కేసు నమోదైనది. వల్లాల రమణ ను స్థానిక ఎస్సై దూషించలేదని తెలిపారు.కేసు అయిన విషయం తెలిసి పోలీసులపై అసత్య ఆరోపణలు చేస్తున్నారు.

## ప్లాస్టిక్ వాడొద్దు... క్యాన్సర్ బారిన పడొద్దు...

**స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర**
**కార్యక్రమంలో ప్రముఖుల హితవు**

**విశాఖపట్టణం,మార్చి 15(ప్రజాక్షేత్రం):**ప్లాస్టిక్ వస్తువులను వాడొద్దు... క్యాన్సర్ బారిన పడొద్దని రాజకీయ,అధికార ప్రముఖులు పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర అజెండాలో భాగంగా శనివారం ఉదయం రైల్వే న్యూకాలనీ దరిలోని సుబ్బలక్ష్మి కల్యాణ మండపంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు,మేయర్ గొలగాని హరివెంటక కుమారి, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్,డిప్యూటీ మేయర్ కె. సతీష్, కార్పొరేటర్లు ఉషశ్రీ, రాజశేఖర్,ఇతర అధికారులు భాగస్వామ్యమై సామూహికంగా స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేశారు.స్వచ్ఛాంధ్ర సాధనలో ప్రతి ఒక్కరం భాగస్వామ్యం అవుతామని హామీ ఇచ్చారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వల్ల కలిగే నష్టాలను ప్రజలకు తెలియపరచాలని, వాటి వినియోగాన్ని తగ్గించేందుకు గాను డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేయాల్సిన ఆవశ్యకత ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.వస్త్రంతో లేదా నారతో తయారు చేసిన బ్యాగులను వినియోగించాలని సూచించారు.తను కూడా నార బ్యాగు వెంట తీసుకెళ్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేసుకున్నారు. క్యాన్సర్ బారిన పడకుండా ఉండాలంటే ప్లాస్టిక్ వస్తువులకు దూరంగా ఉండాలని మేయర్ గొలగాని హరివెంకట కుమారి పేర్కొన్నారు.ప్రభుత్వాలు చేసే ప్రయత్నాలను ప్రజలు అర్థం చేసుకోవాలని, భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వస్తువులకు బదులు ఇతర ప్రత్యామ్నాయాలను వాడాలని, నామోషి అనుకోకుండా ప్రతి ఒక్కరూ నార లేదా వస్త్రంతో తయారు చేసిన బ్యాగులను వాడాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సూచించారు. ప్రతి ఇంటి నుంచీ మార్పు ప్రారంభంకావాల్సి ఉందని ఆకాంక్షించారు.




## మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో షేక్ ఇమామ్,అభిషేక్ జన్మదిన వేడుకలు

**ఖమ్మం,మార్చి 15 (ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్ షేక్ ఇమామ్,కరాటే వేణు కుమారుడు అభిషేక్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జన్మదినం జరుపుకుంటున్న వారిద్దరికి శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించారు.ఖమ్మం నగరంతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన నాయకులు ఈ వేడుకల్లో పాల్గొని ఇమామ్,అభిషేక్ కు జన్మదిన వేడుకలను తెలిపారు.నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు.




## స్థానిక ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి పై సస్పెన్షన్ రద్దు చేయాలి:మండల యూత్ ఉప అధ్యక్షులు భూక్య నాగు నాయక్

**చివ్వేంల,మార్చి 15 (ప్రజాక్షేత్రం):**సూర్యాపేట శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు గౌరవ శ్రీ గుంటగండ్ల జగదీశ్వర్ రెడ్డి గారు అసెంబ్లీలో సభ గౌరవాన్ని కించపరచకుండా చట్ట విరుద్ధంగా చర్యలకు పాల్పడకుండానే కేవలం ఏక వచనంతో మాట్లాడారని ఒక అపనింద అబద్ధాన్ని ప్రచారం చేస్తూ అపవాదన భయఆందోళనతో జగదీశ్వర్ రెడ్డి,సస్పెన్షన్ చేయడం సరికాదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన హామీలను అమలు చేయడం గురించి అసెంబ్లీలో ప్రశ్నిస్తుంటే సభ నుండి సస్పెండ్ చేయడం దారుణం తెలంగాణ రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం ప్రజల వైపు నిలబడి అన్యాయాన్ని ఎండగడుతున్న సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్వర్ రెడ్డి సస్పెండ్ చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాం.అదేవిధంగా తిరిగి స్పీకర్ అసెంబ్లీలో జగదీశ్వర్ రెడ్డినీ స్వాగతించాలని కోరుచున్నాము.



## ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

**మాక్లూర్,మార్చి 15(ప్రజాక్షేత్రం):**

చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం మాక్లూర్ మండలం కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు... చిన్నాపూర్ గ్రామానికి చెందిన గోగుల సాయిలు (30స) శుక్రవారం హోలీ పండగ అనంతరం మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో తన స్నేహితులతో కలిసి గ్రామ శివారులోని గాజులకుంట చెరువులోకి స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్. ఐ రాజశేఖర్ తెలిపారు.



## కూపన్లు,వే బిల్ లేకపోతే ఇసుక ట్రాక్టర్లు సీజ్ చేసి కోర్టుకి హాజరు పరుస్తాం:తహశీల్దార్ సునీతా ఎలిజబెత్



**ఖమ్మం,మార్చి 15(ప్రజాక్షేత్రం):**ముదిగొండ మండల పరిధిలోని పెద్ద మండవ,గంధసిరి మున్నేరు నుంచి తరలించే ఇసుక ట్రాక్టర్లు రూ.1500తో డీడీ తీసి తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారికి కూపన్లను మంజూరు చేస్తున్నారు మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శులు వే బిల్లులు మంజూరు చేస్తున్నారు కానీ వే బిల్లులు,ఇసుక కూపన్లు లాంటివి లేకుండా ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసి కోర్టుకి సరెండర్ చేయడం జరుగుతుందని ముదిగొండ మండల తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆధ్యాత్మిక యాత్ర చేస్తున్న బి.వి.రామ్

- **కాశీ విశ్వేశ్వరుడి దర్శనం**
- **ప్రయాగ్ రాజ్ త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం**
- **ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రార్థన**
- **చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అభివృద్ధి, సంక్షేమ పరిపాలన**
- **జనసేన పార్టీ ఆవిర్భావ సభ విజయవంతం కావడం పట్ల హర్షం**



**ప్రయోగరాజ్,మార్చి 15 (ప్రజాక్షేత్రం)** :తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి. రామ్ ఆధ్యాత్మిక యాత్ర చేస్తున్నారు. శనివారం ఉదయం ప్రయోగరాజ్ లోని త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం ఆచరించారు. అంతకుముందు..శుక్రవారం సాయంత్రం కాశీ విశ్వేశ్వరుడిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆ భగవంతుడిని వేడుకున్నానని తెలిపారు. మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో.. ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి, సంక్షేమ పరిపాలన కొనసాగుతోందన్నారు.ఈ సుపరిపాలనకు కాశీ విశ్వేశ్వరుడి ఆశీస్సులు తోడైతే ప్రజలకు అంతకన్నా కావలసింది ఏముంటుందన్నారు.ఇదిలా ఉండగా పిఠాపురంలో జనసేన పార్టీ ఆవిర్భావ సభ విజయవంతం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రేసులో వడ్డాది ఉదయకుమార్!



**విశాఖపట్నం,మార్చి 15(ప్రజాక్షేత్రం):**ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ రేసులో విశాఖపట్నంకి చెందిన వడ్డాది ఉదయ కుమార్ కూడా ఉన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బ్రాహ్మణ సంక్షేమానికి పెద్దపీట వేయడం పట్ల ఉదయ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.గత పది సంవత్సరాలుగా బ్రాహ్మణ అభ్యున్నతికి,బ్రాహ్మణ సంక్షేమానికి ఉదయకుమార్ వివిధ రకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారు.దేశంలో కరోనా మహమ్మారి పీడించిన సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న బ్రాహ్మణుల కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందజేయడంలో ముఖ్యపాత్ర వహించారు.ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య విశాఖ జిల్లా అధ్యక్షులుగా ప్రస్తుతం బాధ్యతలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు అర్చక, పురోహిత సంఘాలు అలాగే వివిధ ప్రైవేట్ ఉద్యోగాలు చేసే వ్యక్తులకు సంబంధించి బ్రాహ్మణ సంఘాలతో కూడా సత్సంబంధాలు తనకు ఉన్నాయని ఉదయకుమార్ పేర్కొన్నారు. బ్రాహ్మణులకు పూర్తిస్థాయిలో ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందేందుకు బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ పదవికి పోటీ పడుతున్నారు.ఇప్పటికే కూటమి ప్రభుత్వంలో గల పార్టీ పెద్దలను కలిసి తన బయోడేటాను అందజేసినట్టు ఉదయకుమార్ తెలియజేశారు.తనకు బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇస్తే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని పథకాలు బ్రాహ్మణులకు అందేటట్లు చేస్తానని ఉదయకుమార్ తెలియజేశారు.బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ మరింత బలోపేతం చేయడానికి,బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీలో సభ్యత్వ నమోదు అంతే కాకుండా అర్హులైన బ్రాహ్మణ యువతీ యువకులకు వివిధ రకాల వ్యాపారాలు,వృత్తులు చేసుకునేందుకు రుణాలు మంజూరు చేయడానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని ఉదయకుమార్ తెలియజేశారు.అదేవిధంగా ప్రైవేట్ అర్చక,పురోహితులకు బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా వారుకోరుతున్నట్లుగా గుర్తింపు కార్డులు కూడా మంజూరు చేయడానికి కృషి చేయనున్నట్లు ఉదయకుమార్ పేర్కొన్నారు. గతంలో మాదిరిగా బ్రాహ్మణ అగ్రహారాలు ఏర్పాటుచేసి బ్రాహ్మణులందరికీ ప్రభుత్వం మంజూరు చేసే హౌసింగ్ మంజూరు చేయడానికి కృషి చేయడం జరుగుతుందని ఉదయకుమార్ తెలియజేశారు.

# దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బిజ్వారం ఎస్.తిరుమలేష్ ఎన్నిక

**జోగులాంబ గద్వాల జిల్లా,మార్చి 15(ప్రజాక్షేత్రం):**

శనివారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఈవెంట్ హాల్లో ఏర్పాటు చేసిన దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర మహా సభలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు రంగస్వామి సభాధ్యక్షత వహించగా ఈ సమావేశంలో గాయకుడు,జర్నలిస్ట్ బిజ్వారం తిరుమలేష్ ని దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా,దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర వ్యవస్థాపకులు ,అధ్యక్షులు కాశపోగు జాన్ ప్రకటించారు. అనంతరం రాష్ట్ర దళిత జర్నలిస్ట్ ఫోరం కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడి గా ఎన్నికైన బిజ్వారం ఎస్.తిరుమలేష్ ని శాలువతో పాటుగా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.తిరుమలేష్ మాట్లాడుతూ.... దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నిక చేసిన జాన్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా దళిత జర్నలిస్టు ఫోరం అభివృద్ధి కొరకు గాయకుడిగా,జర్నలిస్ట్ గా కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సంక్షేమం కోసం పాటుపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా సివిల్ కోర్ట్ అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్ వడ్డేవాట కృష్ణ,జోగులాంబ గద్వాల జిల్లా దళిత జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షుడు డి.వెంకటన్న,జిల్లా నాయకులు శాంతిరాజ్,కురుమన్న,రజిని కాంత్,రాష్ట్ర దళిత జర్నలిస్టు ఫోరమ్ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# యువతలో శక్తి సామర్థ్యాలను వెలికి తీసి దేశాభివృద్ధికి వినియోగించడమే ముఖ్య ఉద్దేశం : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**నేలకొండపల్లి మార్చి 15(ప్రజాక్షేత్రం):**

పవిత్ర పరివర్తన జ్ఞాన దీక్షలు జరుపుకుందాం, మహనీయులకు ఘన నివాళి అర్పిద్దాం అనే నినాదంతో స్వేరో పవిత్ర మాసం భీమ్ దీక్షను ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. నేలకొండపల్లి మండల కేంద్రంలోని బౌద్ధ క్షేత్రం వద్ద శనివారం భీమ్ దీక్ష కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. ముందుగా ఆయనకు స్వేరోలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భీమ్ దీక్ష స్వేరో పవిత్ర మాసం నెల రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా సాగుతుందన్నారు. ఏప్రిల్ 14న రంగారెడ్డిలో భీమ్ బిక్ష ముగింపు సభ ఉంటుందన్నారు. జ్ఞాన దీక్ష పవిత్ర మాసం ఆవిర్భవించింది. మన మహనీయులు సాధించిన విజయాల స్ఫూర్తితో మన యువతలో నిద్రాణంగా ఉన్న శక్తి సామర్థ్యాలను వెలికి తీసి మన జాతుల ఆత్మగౌరవ ప్రదీప్తికి, దేశాభివృద్ధికి వినియోగించడమే ఈ దీక్ష ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ నెల రోజుల పాటు స్వేరో జ్ఞాన ఖడ్గ ధారణ, స్వేరో పవర్ నేమ్స్ పల్లె బస్తీ నిద్ర,బుక్ రీడింగ్ జ్ఞాన ముగ్గులు, ఆరోగ్య జాతర, భీమ్ విద్యా నిధి, స్వేరో సునామి, భీమ్ విందు సర్కిల్ సందర్శన,భయ దహనం కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో స్వేరోలు పాల్గొన్నారు.



# గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశాభివృద్ధి సాధ్యం:ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్,మార్చి 15(ప్రజాక్షేత్రం):** గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశాభివృద్ధి సాధ్యం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని ధర్మాపూర్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 50 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్లు మరియు కాలువల నిర్మాణపు పనులకు మహబూబ్ నగర్ ఎంపి డికె అరుణ తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ అభివృద్ధికి కేంద్రం నుంచి అధికసంఖ్యలో నిధులు తేచ్చి, మహబూబ్ నగర్ అభివృద్ధికి సహకరించాలని ఎంపి కి ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రతి గ్రామానికి,తాండా లకు సైతం రోడ్లు మరియు కాలువల నిర్మాణపు పనులు తప్పక కల్పించాలనే కృతనిశ్చయంతో ఉన్నామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి,ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్,డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు రాజు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి,తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఉన్నత స్థితికి చేరుకోవాలి:ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్, మార్చి 15(ప్రజాక్షేత్రం ):** మంచి శిక్షణ పొంది,మీరంతా ఉన్నత స్థాయికి చేరుకోవాలి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మెప్మా ఆధ్వర్యంలో పట్టణంలోని కలెక్టర్ బంగ్లా దగ్గర గల వివేకానంద కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన టైలరింగ్ సెంటర్ ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎటువంటి నైపుణ్య శిక్షణ పొందిన అందులో సంపూర్ణంగా శిక్షణ పొందాలని, అలాంటి సందర్భాల్లోనే మనకు ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉంటాయని ఆయన చెప్పారు. మనసుపెట్టి కనీసం మూడు నెలలపాటు సుశిక్షితులైన ట్రేనర్స్ సహకారంతో శిక్షణ పూర్తి చేసుకోవాలని,ఏదైనా ప్రభుత్వ సంస్థ ద్వారా సర్టిఫికెట్ పొందితే చాలా ఉపయోగపడుతుంది. అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ,మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, డిఎంసి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# చాంపియన్స్ ముంబై



- హర్మన్ ప్రీత్ కౌర్ హాఫ్ సెంచరీ
- సమిష్టిగా రాణించిన ముంబై ఇండియన్స్ టీమ్
- 8 పరుగుల తేడాతో ఘన విజయం
- మూడో ఫైనల్లోనూ ఢిల్లీకి నిరాశ

**వరుసగా మూడోసారి ఫైనల్ చేరినా ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు నిరాశ తప్పలేదు. లోస్కోరింగ్ థ్రిల్లర్ లో ఒత్తిడికి గురైన ఢిల్లీ జట్టు..ముంబై ఇండియన్స్ ఆటతీరుకు పరాజయం పాలైంది. కెప్టెన్ ఇన్నింగ్స్ తో హర్మన్ ప్రీత్ కౌర్ ఆకట్టుకోగా..ఢిల్లీ జట్టులో మారిజన్ కాప్ ఫైటింగ్ ఇన్నింగ్స్ తో దడపుట్టించింది. కానీ చివరకు ఒత్తిడిని తట్టుకున్న ముంబై జట్టు రెండోసారి డబ్ల్యూపీఎల్ విజేతగా నిలిచి చరిత్ర సృష్టించింది.**

**ముంబై మార్చి 15(ప్రజాక్షేత్రం):** మహిళల ఐపీఎల్ సీజన్ 3లో ముంబై ఇండియన్స్ జట్టు చాంపియన్ గా నిలిచింది. టోర్నీ ఆరంభం నుంచి అదిరిపోయే ఆటతీరును ప్రదర్శించిన ముంబై.. హోరాహోరీగా సాగిన ఫైనల్లో ఢిల్లీ క్యాపిటల్స్ పై 8 పరుగుల తేడాతో విజయం సాధించింది. తద్వారా రెండోసారి డబ్ల్యూపీఎల్ చాంపియన్ గా నిలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 149 పరుగులు చేసింది. కాగా, 150 పరుగుల విజయలక్ష్యంతో బ్యాటింగ్ చేసిన ఢిల్లీ జట్టు నిర్ణీత ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 141 పరుగులు చేసి ఓటమిపాలైంది. ఢిల్లీ జట్టులో కాప్(40: 26 బంతులు, 5 ఫోర్లు, 2 సిక్సర్లు) ఒంటరి పోరు చేసింది. కాగా, జెమీమా (30: 21బంతులు, 4 ఫోర్లు) మాత్రమే చెప్పుకోదగ్గ స్కోరు సాధించింది. కెప్టెన్ మెగ్ లానింగ్(13), షఫాలి వర్మ(4), అనాబెల్(2), సారా బ్రైస్(5) పరుగులతో విఫలం కాగా..చివరలో యంగ్ నికీ ప్రసాద్(25) కాస్త పోరాడింది. వరుస విరామాల్లో వికెట్లు పడగొడుతూ..అద్భుతమైన ఫీల్డింగ్ తో రనౌట్లు చేసిన ముంబై జట్టు చాంపియన్ గా నిలిచింది. ముంబై బౌలర్లలో నాట్ సీవర్ బ్రంట్ 3, కెర్ 2 వికెట్లు తీసుకోగా షబ్నం, మాథ్యూస్, సైకా ఇసాక్ తలో వికెట్ తీసుకున్నాడు. టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన ముంబై జట్టులో హర్మన్‌ప్రీత్ కౌర్ (66; 44 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లు) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకుంది. నాట్ సీవర్ (30) ఫర్వాలేదనిపించింది. కమలిని (10), అమన్‌జోత్ కౌర్ (14నాటౌట్), సంస్కృతి గుప్తా (8నాటౌట్) పరుగులు చేశారు. అమేలియా కెర్ (2), సజీవన్ సజన (0) విఫలమయ్యారు.



**హర్మన్ వీరవిహారం**

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబైకి ఆరంభంలోనే వరుస షాక్‌లు తగిలాయి. మరిజేన్ కాప్ దెబ్బకు ఓపెనర్లు యాస్తికా భాటియా (8; 14 బంతుల్లో), హేలీ మాథ్యూస్ (3; 10 బంతుల్లో) తొందరగానే పెవిలియన్ చేరారు. తర్వాత క్రీజులోకి వచ్చిన నాట్ సీవర్, హర్మన్‌ప్రీత్ కౌర్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. ఒక దశలో 8 ఓవర్లకు స్కోరు 28/2గా ఉండగా.. తర్వాత వీరిద్దరూ దూకుడు పెంచారు. సదర్లాండ్ వేసిన పదో ఓవర్‌లో ఓ సిక్స్, ఫోర్ రాబట్టిన హర్మన్‌ప్రీత్.. జోనాస్సెన్ వేసిన తర్వాతి ఓవర్‌లో హ్యాట్రిక్ ఫోర్లు బాదింది. మిన్ను మణి వేసిన 13 ఓవర్‌లో రెండు ఫోర్లు కొట్టి హాఫ్ సెంచరీ (33 బంతుల్లో) పూర్తి చేసుకుంది. నిలకడగా ఆడుతున్న నాట్ సీవర్‌ని చరణి వెనక్కి పంపింది. తర్వాత జోనాస్సెన్ ఒకే ఓవర్‌లో అమేలియా కెర్, సజనను ఔట్ చేయగా.. సదర్లాండ్ బౌలింగ్‌లో హర్మన్‌ప్రీత్ పెవిలియన్ చేరింది. చివరి రెండు ఓవర్లలో ముంబయి 25 పరుగులు రాబట్టింది. ఢిల్లీ బౌలర్లలో మరిజేన్ కాప్ 2, జెస్ జోనాస్సెన్ 2, చరణి 2, అన్నాబెల్ సదర్లాండ్ ఒక వికెట్ పడగొట్టారు.

# కర్నూలు జిల్లాలో టిడిపి నేత దారుణ హత్య?

**కర్నూల్,మార్చి 15(ప్రజాక్షేత్రం):** కర్నూలు జిల్లాలో పాత పగలు భగ్గుమన్నాయి.తెలుగు దేశం పార్టీ నేత దారుణ హత్యకు గురయ్యాడు.30 వ వార్డు కార్పొరేటర్ జయరాముడు తండ్రి టిడిపి నేత సంజన్నను గుర్తు తెలియని దుండగులు హతమార్చారు. ఈ ఘటన నగరంలోని షరీఫ్ నగర్ లో చోటుచేసుకుంది. దీంతో కాలనీలో కలకలం రేగింది.ఈ ఘటనతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు.శుక్రవారం రాత్రి సుమారు 9:30 గంటల సమయంలో సంజన్న నివసిస్తున్న షరీఫ్ నగర్‌లోని గూడేకల్లు అల్లి పీర స్వామి మందిరానికి ప్రార్థన చేసుకోవడం కోసం వెళ్లేవాడు. బైక్ మందిరం ముందర ఆపి లోపలికి వెళ్తుండగా హఠాత్తుగా కొంతమంది గుర్తుతెలియని దుండగులు ఒక్కసారిగా వేటకొడవళ్లు, కత్తులతో దాడి చేశారు. దుండగులు పథకం ప్రకారం ముందస్తుగానే ప్రణాళిక రచించి ఈ దాడికి తెగబడ్డారు. ఈ ఘటనకు సంబంధించి సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.ఈ హత్య వెనక పాత కక్షలు కారణమై ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. సంజన భార్య సిపిఎం నుంచి గతంలో కార్పొరేటర్ గా గెలుపొందారు. సంజన్న కుమారుడు జయరాం 30 వ డివిజన్ వైసీపీ కార్పొరేటర్ విజయం సాధించారు.అసెంబ్లీ ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీలో చేరింది సంజన్న కుటుంబం.30 వ డివిజన్‌లో అధిపత్య పోరులో భాగంగా ప్రత్యర్థులు హత్య జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. చాలా ఏళ్లుగా వడ్డె రామాం జనేయులు,సంజన్న కుటుంబాల మధ్య ఆధి పత్య పోరు కొనసాగుతోంది.ఈ నేపథ్యంలోనే హత్యకు ఒడిగట్టి ఉండవచ్చంటున్నారు స్థానికులు.కాగా మృతదేహాన్ని కర్నూలు జిజిహెచ్ కు తరలించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# గ్రూప్ పరీక్షల్లో సత్తా చాటిన జగిత్యాల జిల్లా వాసి

**4 ఉద్యోగాలు సాధించిన బీర్ పూర్ మండల వాసి**

**జగిత్యాల టౌన్,మార్చి 15(ప్రజాక్షేత్రం):** బీర్ పూర్ మండల కేంద్రానికి చెందిన చీర్నేని రాజశేఖర్ ఇటీవల విడుదలైన గ్రూప్2 ఫలితాల్లో 287 ర్యాంక్ రావడంతో గ్రామస్తులు రాజశేఖర్ ను అభినందించారు. గతం లో గ్రూప్ 3 ఫలితాల్లో 86 వో ర్యాంకు వచ్చి ప్రస్తుతం ఆర్మూర్ డిగ్రీ కళాశాల లో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. రాజశేకర్ గతంలో రైల్వేలో, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌గా ఉద్యోగాలు చేశారు. వాటటిని వదిలిన రాజశేఖర్ గ్రూప్2 ఫలితాల్లో 287 ర్యాంకు రావడం గమనార్హం. వ్యవసాయ కుటుంబం లో పుట్టి ఉన్నత ఉద్యోగాలు సాధించిన రాజశేఖర్ గ్రామస్తులు అభినందించారు.



# నార్కోటిక్స్ డాగ్స్‌తో తనిఖీలు

- గంజాయి ఇతర మత్తుపదార్థాల పై పటిష్టమైన నిఘా
- గంజాయి రహిత జిల్లాగా ప్రతి ఒక్కరూ సహకరించాలి
- యువత తాత్కాలిక ఆనందం కొరకు జీవితాలు నాశనం చేసుకోవద్దు
- గజ్వేల్ అదనపు ఇన్స్పెక్టర్ ముత్యంరాజు

**గజ్వేల్, మార్చి 15(ప్రజాక్షేత్రం):** గంజాయి ఇతర మత్తుపదార్థాల నివారణ గురించి నార్కోటిక్స్ డాగ్స్ అనుమానాస్పద ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించడం జరిగింది. గంజాయి ఇతర మత్తుపదార్థాల పై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. గంజాయి రహిత జిల్లా గా ప్రతి ఒక్కరూ సహకరించాలి. యువత తాత్కాలిక ఆనందం కొరకు జీవితాలు నాశనం చేసుకోవద్దు. ఈ సందర్భంగా గజ్వేల్ అదనపు ఇన్స్పెక్టర్ ముత్యంరాజు, మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ అనురాధ ఆదేశానుసారం గజ్వేల్ పట్టణంలో కిరాణా షాపులలో బేకరీలలో, టీకొట్లలో, పాన్ డబ్బాలు, తదితర అనుమానాస్పద ప్రదేశాలలో డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా లేక అక్రమంగా రవాణా చేసిన పాన్ షాపులలో కానీ ఇతర షాపులలో అమ్మిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే అమ్మిన విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్,1908 లేదా గజ్వేల్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాగ్ స్క్వాడ్ సిబ్బంది, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన ఆటో ఆటో.

**8 మంది విద్యార్థులకు గాయాలు..**

**పెద్దపల్లి, మార్చి 15(ప్రజాక్షేత్రం):** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల వద్ద రాజీవ్ రహదారిపై శనివారం రోడ్డు ప్రమాదం జరిగింది. రోడ్డుపై ఆగి ఉన్న లారీని ఆటో ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో సుల్తానాబాద్ ఆల్ ఫోర్స్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పెద్దపల్లికి చెందిన 8 మంది విద్యార్థులకు గాయాలయ్యాయి. అందులో ఐదుగురికి గాయాలు కాగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు , తీవ్ర గాయాలు అయినా ఆదిత్య అనే విద్యార్థిని కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. ప్రతిరోజు వచ్చే ఆటో రాకపోవడంతో, సుల్తానాబాద్ బస్టాండ్ వద్ద విద్యార్థులు రన్నింగ్ ఆటో ఎక్కినట్టు తెలిసింది. సంఘటన స్థలానికి సుల్తానాబాద్, పెద్దపల్లి పోలీసులు చేరుకొని, క్షతగాత్రులను పెద్దపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. కేసు



# భారత్ కు రెండు టెస్లా కార్లు

**విక్రయాలు ప్రారంభించిన టెస్లా**

**నేషనల్ బ్యూరో,మార్చి 15(ప్రజాక్షేత్రం): :** టెస్లా భారతదేశంలో తన కార్ల విక్రయాలను ప్రారంభించడానికి సిద్ధమైంది. తాజాగా భారతదేశంలో రెండు ఎలక్ట్రిక్ కార్ల విక్రయాల కోసం.. సర్టిఫికేషన్ హోమోలోగేషన్ ప్రక్రియను ప్రారంభించింది. దేశంలో కార్లను విక్రయించే ముందు సర్టిఫికేషన్ హోమోలోగేషన్ ప్రక్రియ తప్పనిసరి. కాబట్టి టెస్లా ఇండియా మోటార్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ భారతదేశంలో 'మోడల్ వై, మోడల్ 3' కార్ల హోమోలోగేషన్ కోసం రెండు దరఖాస్తులను సమర్పించింది.



# మనుషులకు బర్డ్ ఫ్లూ సోకకుండా ఏం చేయాలి..?

మహారాష్ట్రతోపాటు తెలుగు రాష్ట్రల్లో బర్డ్ ఫ్లూ వైరస్ కలకలం రేపుతోంది. ఈ వ్యాధి కారణంగా భారీ సంఖ్యలో కోళ్లు మృతిచెందాయి. అయితే, ఇప్పటివరకు కోళ్లకు వచ్చిన వైరస్ ఇప్పుడు మనుషుల్లోనూ వస్తోంది. తాజాగా ఏపీలో తొలి బర్డ్ ఫ్లూ కేసు నమోదైంది. ఏలూరులో ఓ మనిషికి పరీక్షలు చేయగా బర్డ్ ఫ్లూ పాజిటివ్ గా తేలింది. కోళ్ల ఫామ్ కు దగ్గరలో ఉంటున్న ఆ వ్యక్తిలో మొదటగా బర్డ్ ఫ్లూ లక్షణాలు కనిపించాయి. దీంతో వైద్యులు అతడికి టెస్ట్ చేయగా బర్డ్ ఫ్లూ సోకినట్లు తేలింది. వెంటనే అధికారులు అప్రమత్తమయ్యారు. ఇతర రాష్ట్రాలు కూడా అలర్ట్ అయ్యాయి. గత కొద్ది రోజుల నుంచి ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి కోళ్లు, ఎగ్స్, ఇతర వస్తువుల ఎగుమతులు గానీ, దిగుమతులను నిషేధించిన విషయం తెలిసిందే. చెక్ పోస్టులను ఏర్పాటు చేసి ఎక్కడికక్కడే ఆపి వేసి వెనక్కి పంపిస్తున్నారు. బర్డ్ ఫ్లూ కారణంగా చికెన్ గుడ్లు అమ్మకాలపై తీవ్ర ప్రభావం పడింది. దీంతో చికెన్, కోడిగుడ్ల వినియోగం భారీగా తగ్గింది. అటు కోళ్లు కూడా భారీగా మృత్యువాతపడుతుండడంతో పౌల్ట్రీ యజమానులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఉన్న కోళ్లకు వైరస్ సోకుండా పలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అయితే, ఇప్పటివరకు కోళ్లకు సోకిన బర్డ్ ఫ్లూ ఇప్పుడు మనుషులకు సోకడంతో జనాలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో బర్డ్ ఫ్లూ వైరస్ అంటే ఏమిటి..? రాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలి..?దాని లక్షణాలు ఎలా ఉంటాయి..? వస్తే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి..? తదితర వివరాలను తెలుసుకుంటున్నారు.

**మొదటగా ఎప్పుడు గుర్తించారు..?**

ఈ వైరస్ ను ఏవియన్ ఫ్లూ అని కూడా అంటారు. ఇది పక్షులలో వ్యాపించే అంటువ్యాధి. అరుదైన సందర్భాల్లో ఇది మానవులను కూడా ప్రభావితం చేస్తుంది. బర్డ్ ఫ్లూ వైరస్‌లో చాలా రకాల జాతులు ఉన్నాయి. వాటిలో ఎక్కువ భాగం మానవులకు సోకవు. కానీ ఇటీవలి సంవత్సరాలలో ఆందోళన కలిగించే 4 రకాలు ఉన్నాయి. పలువురు వైద్య నిపుణులు తెలిపిన దాని ప్రకారం.. అవి H5N1, H7N9, H5N6, H5N8. ఇందులో H5N1, H7N9, H5N6 ప్రజలను అంత తేలికగా సంక్రమింపజేయవు. సాధారణంగా ఇవి మానవుల నుండి మానవులకు వ్యాపించవు. అయినప్పటికీ ప్రపంచవ్యాప్తంగా చాలా మందికి ఈ వ్యాధి సోకింది. దీని వలన అనేక మంది మరణాలు సంభవించాయి. ఫిబ్రవరి 2021లో రష్యాలో మొదటిసారిగా H5N8 కొద్ది సంఖ్యలో ప్రజలకు సోకినట్లు కనుగొనబడింది. అయితే, బర్డ్ ఫ్లూ వ్యాధి సోకిన పక్షులను తాకడం, రెట్టలు లేదా పరుపులను తాకడం, వ్యాధి సోకిన కోళ్ళను చంపడం లేదా వంట కోసం సిద్ధం చేయడంతోపాటు పలు ఇతర కారణాల వల్ల కూడా ఈ వైరస్ మనుషులకు సోకే అవకాశం ఉంది.

**మానవులలో బర్డ్ ఫ్లూ లక్షణాలు**

బర్డ్ ఫ్లూ మానవులకు సోకితే వారిలో వైరస్ లక్షణాలు త్వరగా కనిపిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. వారిలో శరీరం ఎక్కువ ఉష్ణోగ్రతకు గురికావడం, వణకడం, కండరాల నొప్పులు రావడం, దగ్గు, ఊపిరి ఆడకపోవడం, తలనొప్పి రావడం, కడుపు నొప్పి, ఛాతి నొప్పి, కండ్లకలక, ముక్కు లేదా చిగుళ్ల నుంచి రక్తం కారడం, అతిసారం వంటి లక్షణాలు కనిపిస్తాయని పేర్కొంటున్నారు. వెంటనే వారు వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలని, అదేవిధంగా వారు ఆ వ్యాధి ఇతరులకు సోకకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

'ఆహారాన్ని తీసుకునేముందు పలు జాగ్రత్తలు తీసుకోవాలి. గోరువెచ్చని నీళ్లు, సబ్బుతో మీ చేతులు, కాళ్లను శుభ్రం చేసుకోవాలి. మాంసం తినాల్సి వస్తే దానిని వండే సమయంలో ఎక్కువగా వేడి చేయాలి. పక్షులు, కోళ్లకు దూరంగా ఉండడం మంచిది. పచ్చి గుడ్లు తినొద్దు. జబ్బు పడిన కోళ్లు, పక్షుల వద్దకు వెళ్లొద్దు. జంతువుల మార్కెట్లు, కోళ్ల ఫారాలకు వెళ్లొద్దు' అంటూ వైద్య నిపుణులు సూచిస్తున్నారు.






# మట్టి కుండల నీళ్లే ఎందుకు తాగాలి..?

క్రమక్రమంగా రాష్ట్రంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజల చూపు క్రమక్రమంగా మట్టి కుండల వైపు మళ్లింది. మట్టి కుండలను కొనుక్కుని, వాటిలోని నీళ్లనే తాగుతున్నారు. అయితే, చాలా మందికి డౌట్ ఉంటుంది. అదేమంటే.. ఫ్రిడ్జ్ ఉంటుంది కదా.. అది కాకుండా మట్టి కుండలను ఎందుకు కొనుక్కుంటున్నారు..? వాటిలోని నీళ్లను అంత ఇష్టంగా ఎందుకు తాగుతున్నారు? అనే డౌట్ ఉంటుంది. ఈ విషయమై వైద్య నిపుణులు పేర్కొన్నదాని ప్రకారం.. 'ఎండాకాలంలో మట్టికుండలో నీళ్లు తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న సమయంలో ఈ నీళ్లు తాగడం వల్ల అనేక రకాల బెనిఫిట్స్ ను పొందవచ్చు. కుండలోని నీళ్లు చల్లగా ఉంటాయి. వాటిని తాగితే ఆరోగ్యానికి చాలా మంచిది. ముఖ్యంగా ఎండ నుంచి ఉపశమనం కలుగుతుంది. కుండలోని నీళ్లు శరీరంపై ఎటువంటి ప్రభావం చూపవు. కండలోని నీళ్లలో విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఈ నీరు శరీరంలో గ్లూకోజ్ స్థాయిని నిర్వహించడానికి సహాయపడుతుంది. అదేవిధంగా శరీరంలోని జీవక్రియ కూడా మెరుగుపడుతుంది. ఇలా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి' అని వారు పేర్కొంటున్నారు.





# వేడిని తట్టుకునే టిప్స్

గత కొద్ది రోజుల నుంచి అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజలు కొంత ఇబ్బంది పడుతున్నారు. ఎండ అధికంగా ఉండడంతో పలు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. లేకపోతే దాని బారిన పడే అవకాశం లేకపోలేదని సూచిస్తున్నారు. 'బయటకు వెళ్లేవారు గొడుగు, కళ్లద్దాలు, హెల్మెట్, గ్లౌజ్‌లు వాడాలి. తీసుకునే ఆహారంలో తగినంత ఉప్పు, నీరు, పోషక విలువలు ఉండేవిధంగా చూసుకోవాలి. పండ్ల రసాలు, కొబ్బరి నీళ్లు తాగడం ఈ సమయంలో ఆరోగ్యానికి మంచిది. ఒంటికి వదులుగా ఉండే దుస్తులు ధరించాలి. రోజుకు కనీసం నాలుగు లీటర్ల మంచినీరు తీసుకోవాలి. ఇంట్లో వాతావరణం చల్లగా ఉండే విధంగా చూసుకోవాలి. ఎండలోకి తప్పనిసరిగా వెళ్లేవారు సన్‌స్క్రీన్ లోషన్స్ తప్పనిసరిగా వాడాలి. ముఖ్యంగా పసి పిల్లలపై ఎండ ప్రభావం పడకుండా చూసుకోవాలి. ఉదయం 8 గంటలలోపే పిల్లలకు స్నానాలు ముగించాలి. వారికి పలుచని దుస్తులు వేయాలి. అదేవిధంగా వృద్ధుల విషయంలో కూడా అత్యంత జాగ్రత్తగా ఉండాలి. వారు ఇంటి నుంచి బయట రాకుండా ఉండేలా చూడాలి. ఒకవేళ తప్పనిసరి అయితే, అన్ని జాగ్రత్తలు తీసుకుని వారిని బయటకు తీసుకురావాలి' ఇలా జాగ్రత్తలు తీసుకుంటే ఎండ నుంచి ఎండా వేడిమి నుంచి బయటపడొచ్చని చెబుతున్నారు.




# రేసింగ్ ట్రాక్‌పై నాగ చైతన్య, శోభిత

ప్రస్తుతం టాలీవుడ్ క్యూట్ కపుల్స్‌లో నాగ చైతన్య, శోభిత జంట ఒకటి.సమంత నుండి విడిపోయాక నాగ చైతన్య కొన్ని నెలల పాటు శోభితతో ప్రేమాయణం నడిపి గత ఏడాది వివాహం చేసుకున్నాడు. ఇక పెళ్ళైనప్పటి నుండి వీరిద్దరు చాలా సరదాగా గడుపుతున్నారు. సోషల్ మీడియాలో యాక్టీవ్ రోల్ పోషించే శోభిత ఎప్పటికప్పుడు వాటికి సంబంధించిన ఫోటోస్ షేర్ చేయడంతో వైరల్ అయ్యాయి. ఈ జంట ఆమ్‌స్టర్‌డామ్ , మెక్సికోలలో వీధి వీధి తిరుగుతూ సరదాగా ఎంజాయ్ చేశారు. ఉదయం బ్రేక్ ఫాస్ట్ నుండి సాయంత్రం వరకు ఎలా గడిపారో ఫోటోల ద్వారా తన అభిమానులకు తెలియజేసింది.

అయితే తాజాగా ఈ జంట రేసింగ్ ట్రాక్‌పై సందడి చేసింది.తండేల్ సక్సెస్ తర్వాత నాగచైతన్య, శోభిత దంపతులు హాలిడే ట్రిప్ ఎంజాయ్ చేస్తుండగా, ఈ క్రమంలోనే కార్ రేసింగ్ ట్రాక్ వద్ద తమ దేను సరదాగా గడిపారు.చై, శోభిత కలిసి రేసింగ్ ట్రాక్‌లో గడిపిన క్షణాలను శోభిత సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. కాగా, చైతన్యకి రేసింగ్ అంటే చాలా ఇష్టం . అందుకే శోభితను సైతం అక్కడకు తీసుకెళ్లారు. ఆమెతో సరాదాగా రేసింగ్ కారు నడిపారు. అంతే కాదండోయ్.. నాగ చైతన్య తనకు ఇష్టమైన రేసింగ్ కారులో శోభితను కూర్చోబెట్టి ఫోటోలు దిగగా, ఇవి నెటిజన్స్‌ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇక ఇటీవలే ఈ కపుల్ యూరప్ ట్రిప్ ఎంజాయ్ చేశారు.

గ తేడాది డిసెంబర్ 4న హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోలో శోభిత మెడలో మూడు ముళ్లు వేశాడు నాగ చైతన్య. ఓ ఇంటర్వ్యూలో ఆమెతో జీవితాన్ని పంచుకోవడం చాలా ఆనందంగా ఉందని.. తనతో అన్ని విషయాలు పంచుకుంటానని, ఎప్పుడైనా కన్ఫ్యూజ్ అయితే వెంటనే ఆమె సలహా తీసుకుంటానని నాగ చైతన్య స్పష్టం చేశారు. తండేల్ సక్సెస్ జోష్ లో ఉన్న నాగ చైతన్య ఇప్పుడు చాలా జోష్‌తో కనిపిస్తున్నారు. భార్య శోభితని తీసుకొని పలు ప్రాంతాలకి తిరుగుతున్నాడు. ఈ కొత్త జంటను ఇలా చూసి అక్కినేని ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. క్యూట్ కపుల్ ఎంజాయ్ చేయండి అంటూ కామెంట్లు చేస్తున్నారు.





# మెగా ప్రాజెక్ట్ నుంచి శ్రీలీల ఔట్..!

సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉన్న హీరోయిన్ శ్రీలీల. పుష్ప 2 కిస్సిక్ అంటూ కుర్రకారుకు కిక్కెంచిన ఈ చిన్నది ప్రస్తుతం వరుస ప్రాజెక్ట్‌లతో బిజీ అయింది. బడా హీరోల సరసన కూడా నటించే అవకాశాలు అందుకుంది. ఇప్పటికే మహేష్‌బాబుతో 'గుంటూరు కారం' సినిమాలో కనిపించి మంచి మార్కులు కొట్టేసింది. ఇప్పుడు యంగ్ హీరో నితిన్‌తో పాటు మెగా పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సరసన కూడా ఒక సినిమాలో నటించనుంది. అదే 'ఉస్తాద్ భగత్‌సింగ్' ఈసినిమా షూటింగ్‌కు సంబంధించి ఇప్పటికే కొన్ని షెడ్యూల్స్‌లో కూడా శ్రీలీల పాల్గొన్నది. కానీ ఇప్పుడు ఈ సినిమా నుంచి తప్పుకోవాలని ప్లాన్ చేస్తోందట. అందుకు ఈ ప్రాజెక్ట్ ఆలస్యం అవుతుండటమే ప్రధాన కారణంగా తెలుస్తోంది.

ఈ సినిమాకి మిగతా సినిమాల డేట్స్ అడ్జస్ట్ చేసి కాల్షీట్స్ ఇచ్చింది కానీ ఇప్పటికీ సినిమా ముందు వెళ్లకపోతుండడంతో శ్రీలీల ఈ సినిమా నుంచి తప్పుకోవాలని చూస్తున్నట్టుగా తెలుస్తుంది. కాగా ఇప్పటికే ఆలస్యం అవ్వడంతో ఇక ముందు ఎప్పుడు ఈ సినిమా మొదలు అవుతుందో కూడా క్లారిటీ లేకపోవడం, పైగా ఒకవేళ ఇది మొదలైతే మరో సినిమాకి ఇచ్చిన డేట్స్ మళ్ళీ ఇబ్బందికరంగా మారుతాయేమో అని శ్రీలీల ఈ షాకింగ్ డెసిషన్ తీసుకున్నట్టుగా తెలుస్తుంది. మరి ఇందులో ఎంతమేర నిజం ఉంది అనేది వేచి చూడాలి.

# నమ్మితే మొహమాట పడను




తెలుగు ప్రేక్షకులను చూస్తుంటే చాలా గర్వంగా ఉందన్నాడు నేచురల్ స్టార్ నాని. తాను నిర్మించిన 'కోర్ట్' సినిమా హిట్ కావడంపై నాని మాట్లాడాడు. సినిమా సక్సెస్‌ను పావురాలు ఎగరేసి సెలబ్రేట్ చేసుకున్నారు. తెలుగు ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగానే 'కోర్ట్' సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్‌లో తాను చేసిస వ్యాఖ్యలపై స్పందించాడు. 'కోర్ట్ సినిమా నచ్చకపోతే త్వరలో రానున్న నా సినిమా 'హిట్-3'ని ఎవరూ చూడొద్దు' అన్న మాటలను గుర్తు చేశాడు. తాను ఎప్పడూ అంతేనని, నమ్మితే మొహమాటం లేకుండా మనసులో అనిపించింది చెప్పేస్తానని చెప్పాడు.

"నేను ఏదైనా బలంగా నమ్మితే నిర్మొహమాటంగా మాట్లాడతా ('కోర్ట్' నచ్చకపోతే 'హిట్ 3' చూడకండి అనే కామెంట్‌ను ఉద్దేశిస్తూ). దీంతో, 'అదేంటి.. అలాంటి స్టేట్‌మెంట్ ఇచ్చావ్?' అని నా చుట్టూ ఉండేవారు కంగారు పడుతుంటారు. నన్ను, నా టీమ్‌ని గెలిపించినందుకు తెలుగు ప్రేక్షకులకు కృతజ్ఞతలు. ముందు నుంచీ సపోర్ట్ చేస్తున్న మీడియాకు థాంక్స్. మంచి సినిమా తీసినప్పుడు విడుదల రోజు ఆనందించడం సహజం. కానీ, నా కెరీర్‌లోనే తొలిసారిగా ఈ సినిమా విషయంలో మూడు రోజులుగా రిలీజ్ సందడి ఉంది (ప్రీమియర్స్ గురించి చెబుతూ). 'ఇలాంటి అంశాలు ఉంటేనే సినిమా చూస్తారు' అనే అభిప్రాయాలు కొందరు వ్యక్తం చేస్తుంటారు. తెలుగు సినిమాలపై అభిప్రాయాలను మార్చుకునేందుకు 'కోర్ట్' సరికొత్త నిర్వచనం ఇచ్చింది. తెలుగు ప్రేక్షకుల విషయంలో గర్వపడుతున్నా" అని తెలిపాడు.

# 'బ్రహ్మాస్త్ర-2' ఆగలేదు..

భారీ అంచనాలతో వచ్చి ప్రేక్షకులను ఉసూరుమనిపించిన సినిమాల్లో 'బ్రహ్మాస్త్ర' కూడా ఒకటి. అమితాబ్ బచ్చన్, నాగార్జున, రణ్‌బీర్ కపూర్, అలియాభట్ ఇలా పలువురు స్టార్లను ఒకే స్క్రీన్‌పైకి తీసుకొచ్చినా సినిమా మాత్రం అంతంత మాత్రమే అన్న టాక్ తెచ్చుకుంది. ఈ సినిమాకు వచ్చిన టాక్‌తో 'బ్రహ్మాస్త్ర-2' ఆగిపోయిందని, ఈ ప్రాజెక్ట్‌ను నిర్మాతలు అటకెక్కించేశారన్న వార్తలు జోరందుకున్నాయి. అయితే తాజాగా 'బ్రహ్మాస్త్ర-2' ప్రాజెక్ట్‌పై కీలక అప్‌డేట్ వచ్చింది.

తాజాగా హీరో రణబీర్ కపూర్ పెదవి విప్పాడు. అందరూ అనుకుంటున్నట్టుగా 'బ్రహ్మాస్త్ర-2' సినిమా ఆగిపోలేదని స్పష్టం చేశాడు. అయితే... దర్శకుడు అయాన్ ముఖర్జీ... హృతిక్ రోషన్, ఎన్టీఆర్ నటిస్తున్న 'వార్ -2' సినిమాతో బిజీ ఉన్నారని, ఒక్కసారి ఆ సినిమా విడుదలై పోయిన తర్వాత 'బ్రహ్మాస్త్ర-2' పైనే ఆయన ఫోకస్ పెడతాడని అన్నారు. తమ చిత్రం ఆలస్యమౌతోంది తప్పితే ఆగిపోలేదని క్లారిటీ ఇచ్చాడు.



# సమంత బాటలోనే రాశీ ఖన్నా..?

టాలీవుడ్‌లో స్టార్‌డమ్ అందుకున్న హీరోయిన్లు చాలా మంది బాలీవుడ్ బాట పడుతున్నారు. బాలీవుడ్‌లో అడుగు పెట్టిన తర్వాత వాళ్లు టాలీవుడ్ వైపు కన్నెత్తి కూడా చూడట్లేదు. ఇలా ఇప్పటికే పలువురు స్టార్ హీరోయిన్లను బాలీవుడ్‌కు బహుమతిగా ఇచ్చింది టాలీవుడ్. అక్కడ వరుస ఫ్లాప్‌లతో అవకాశాలు సన్నగిల్లినప్పుడు కొందరు మళ్ళీ టాలీవుడ్‌లో అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. మిగిలన వారు మాత్రం ఒక్కసారి బాలీవుడ్‌కు వెళ్లామంటూ టాలీవుడ్‌తో సంబంధం లేనట్లు బిహేవ్ చేస్తున్నారు. సమంత, రకుల్ ప్రీత్ సింగ్ ఈ జాబితాలోకే వస్తారు. 'సీటాడెల్: హనీబనీ' సిరీస్ తర్వాత 'రక్త బ్రహ్మాండ' సిరీస్‌తో బాలీవుడ్‌లో సమంత ఫుల్ బిజీ అయిపోయింది. ఇప్పుడు శ్యామ్ బాటలోనే మరో ముద్దుగుమ్మ రాశీ ఖన్నా కూడా నడుస్తున్నట్లు కనిపిస్తోంది. నాగ చైతన్య థాంక్యూ తర్వాత మరో తెలుగు మూవీలో కనిపించలేదు రాశీ. ఈ రెండేళ్ల పాటు తిరు, సర్దార్, యోధ, ఆరణ్మనై 4, సబర్మతి రిపోర్ట్, అగత్యాతో బాలీవుడ్, కోలీవుడ్ ప్రాజెక్టులతో హాయ్ చెప్పింది అమ్మడు. ప్రెజెంట్ తెలుగులో సిద్దు జొన్నలగడ్డతో తెలుసు కదాలో యాక్ట్ చేస్తోంది. ఈ సినిమాతో నీరజ కోన దర్శకురాలిగా ఇంట్రడ్యూస్ అవుతోంది. రాశీ చేతిలో ఉన్న ఏకైక సౌతిండియన్ ప్రాజెక్ట్ ఇది. మరో తెలుగు మూవీకి కమిటైన టాక్ లేదు. తెలుసు కదాతో పాటు హిందీలో టైమ్ అనే సినిమా చేస్తోంది రాశీ ఖన్నా. 12త్ ఫెయిల్ హీరో విక్రాంత్ మాస్సే హీరోగా నటిస్తున్నాడు. సబర్మతి రిపోర్ట్ తర్వాత మరోసారి జోడీ కడుతున్నారు విక్రాంత్ అండ్ రాశీ. ఇదే కాకుండా రాజ్ అండ్ డీకే హిట్ సిరీస్ ఫర్జీలో సీక్వెల్లో కూడా నటించబోతుంది. రీసెంట్లీ ఈ విషయాన్ని లీక్ చేసింది అమ్మడు. ఫర్జీ 2 కోసం రాజ్ అండ్ డీకే స్క్రిప్ట్ వర్క్ చేస్తున్నట్లు వెల్లడించింది. ఇలా హిందీలో బిజీగా ఉంటూ.. తెలుగులో అరకొర సినిమాలతో సరి పెట్టేస్తోంది భామ.

